జమీన్‌రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు

మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

ESTD. 1930
Regd. No. H. NL. 18
సంపుటి 60 సంచిక 1
6-1-1989
నెల్లూరు
శుక్రవారం
12 పేజీలు [illegible]

రెచ్చగొడితే రాష్ట్రం భస్మీపటలమే!

[illegible] మోహనరంగా హత్య రాష్ట్రాన్ని రాజకీయానికే సంక్షుభితం చేస్తున్నది. ఈ దారుణానికి కారణం కులవిద్వేషమో, వర్గ [illegible] రాజకీయ కక్ష్యో తేలవలసి ఉంది. తదనంతర పరిణామాలు తెలుగుదేశం ప్రభుత్వానికి రాజకీయ [illegible] సవాలుగా పరిణమిస్తున్నాయి.

[illegible] విఫలమైనా కనీసం హత్యానంతర [illegible] సమర్థవంతంగా వ్యవహరించగలిగి ఉండివుంటే ఇటువంటి సమస్యలు [illegible]! అయితే ఎన్టీఆర్ ప్రభుత్వం, ఆయన పోలీసు యంత్రాంగం రెండు సందర్భాల్లోను ఘోరవైఫల్యం చెందడంతో మొత్తం రాష్ట్రమే [illegible] అగ్నిగుండంగా మారిపోయింది.

* మా ప్రత్యేక విలేఖరి *

[illegible] నిస్సందేహంగా మానవతా రహితమైనది. [illegible] ప్రభుత్వాన్ని, పోలీసు [illegible] ప్రజాస్వామ్యయుతంగా [illegible] ప్రజాహృదయాలను కలుక్కుమనిపించింది.

[illegible] వికారణాలతో [illegible]

విజయవాడతో సహా పలు పట్టణాలు [illegible] పన్నెండురోజుల తర్వాత కూడా [illegible] భయం [illegible] పట్టణాల్లో [illegible] తున్నాయి. నిన్నమొన్నటివరకు అన్నదమ్ములవలె మెలగినవారే [illegible] శత్రువులవలె మారిపోయారు.

ఇంకొక ప్రక్క విజయవాడ, గుంటూరు, [illegible] పట్టణాలలో జరిగిన విధ్వంసకాండను చూస్తే [illegible]

[illegible] పోతున్నది. [illegible] సమయంలో జరిగిన [illegible] [illegible] రాజకీయమో [illegible] లేదు. రంగా హత్యానంతర విధ్వంసం [illegible] ఘోరమైనది. [illegible] రాత్రికిరాత్రి [illegible] పడిపోయాయి. వారి [illegible] కూలిపోయిన వారి [illegible] నిలబెట్టడం ఈ ప్రభుత్వానికి అసాధ్యమైన విషయం.

ఇప్పటివరకు జరిగింది ఒకఎత్తు; ఇక జరిగేది, జరగాల్సింది ఇంకొకఎత్తు; ఇంత విధ్వంసాన్ని, విలయాన్ని సృష్టించింది రాజకీయవాదులే. దీన్ని నివారించగల్గింది రాజకీయవాదులే! కానీ ఇటు తెలుగుదేశం, అటు కాంగ్రెస్‌పార్టీలు [illegible] ప్రవర్తించడం [illegible] విజయవాడ వచ్చిన ముఖ్యమంత్రి, [illegible] అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుల ప్రతినిధివర్గం, రాష్ట్ర ప్రతిపక్ష నేతల బృందం, మంత్రులు [illegible]

నాలు [illegible] దానికే సమయం వెచ్చించారు. [illegible] చంద్రబాబునాయుడు, [illegible] వాటు చెప్పగొట్టే ప్రసంగాలు చేశారు.

ఇంత విధ్వంసం చూసినతర్వాతకూడా రాష్ట్రంలోని ఏ రాజకీయవాదిలోనూ మార్పు [illegible] లేదు. [illegible]

—తరువాయి 6వ పేజీలో



అరవసోదరులకు అరచేతిలో స్వర్గం చూపుతున్నారు!

[illegible]

> 150 కోట్ల అప్పులరద్దు; 25 లక్షల ఉద్యోగాల సృష్టి: శాసనమండలి పునరుద్ధరణ; స్త్రీలకు రిజర్వేషన్లు; 1రూ.కే కిలో బియ్యం......
>
> వాగ్దానాల వరదలో ఎవరూ ఎవరికీ తీసిపోవడంలేదు!

[illegible]

—కొరవ 12వ పేజీలో

పినాకినీ తీరం

కొత్త సంవత్సరంలో పాత సంగతులు!

[illegible]

—కొరవ 7వ పేజీలో

•• శ్రద్ధాంజలి



యరబోలు సుబ్బరామిరెడ్డి

జననం : 14-4-1918 మరణం : 31-12-1988

పూజ్యులు, మా తండ్రి

యరబోలు సుబ్బరామిరెడ్డిగారు

మైపాడు - నెల్లూరు జిల్లా.

31-12-88 తేది శనివారం స్వర్గస్తులైనారు.

వారి ఆత్మకు శాంతి చేకూర్చమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

వారి కర్మక్రతువులు

10-1-1989 తేది మంగళవారము-నిలుపు

11-1-1989 తేది బుధవారము-ఎత్తురేపు

మైపాడులో మా స్వగృహమునజరుగును, బంధుమిత్రులు తెలియగోరుతాము.

కుమారుడు : శ్రీనివాసులురెడ్డి కోడలు : శోభారాణి భార్య : యరబోలు కౌసల్యమ్మ.

కుమార్తెలు :- అల్లుళ్ళు:-

కోటంరెడ్డి నాగభూషణమ్మ - కోటంరెడ్డి హరిహరరెడ్డి (పవ్వేరు)

కోటంరెడ్డి ఇంద్రసేనమ్మ - కోటంరెడ్డి వెంకటరామరెడ్డి (వీరారెడ్డిపాళెం)

ఇందుపూరు దేవసేనమ్మ - ఇందుపూరు చంద్రశేఖరరెడ్డి (కొమరిక)

రేబాల సీతమ్మ - రేబాల దశరథరామిరెడ్డి B.E. (హైదరాబాదు)

ఇరికి గిరిజమ్మ - స్వర్గీయ డా॥ ఇరికి ప్రసాదరెడ్డి (తిరుపతి)

గరిసె పద్మావతమ్మ - గరిసె శ్రీనివాసరెడ్డి B.E. (హైదరాబాదు)

మనుమలు : ఉపేంద్ర, శ్రీధర్, గిరిధర్, మల్లిక్, సుబోధ్, రాజేంద్ర, వినోద్, స్వరూప్.

మనుమరాళ్ళు : శోభారాణి, రేవతి, రజని, సంధ్యారాణి, నిరుప, రేఖ, శ్రీవిసిల.

జమీన్‌రైతు

నిందలు, నాటకాలు

విజయవాడ శాసనసభ్యుడు మోహనరంగారావు హత్య తర్వాత ప్రశాంతంగా చెలరేగిన అరాచకానికి సంబంధించి ఎవరు బాధ్యులు అనే విషయంలో అసలు విషయాన్ని ప్రక్కదారి పట్టించడానికి, పార్టీ పరువు కాపాడడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. మోహనరంగా హత్యనేకాదు, తర్వాత సంభవించిన మారణహోమాన్ని కూడా గర్హించని విజ్ఞులుండరు. అదెంత దారుణమైనదో, ఇదీ అంతకుమించి అమానుషమైనది.

కాని మోహనరంగా ప్రాణాన్ని కాపాడడంలోను, ఆ తర్వాత అమాయకుల ధన మాన ప్రాణాలను రక్షించడంలోను ఘోరంగా విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం ఆ నిందను ఇతరులమీద నెట్టడానికి చేస్తున్న ప్రయత్నం చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతుంది. ఈ అరాజకానికి ఒక కులంవారే కారణమని ఒకసారి అన్నారు; కాదు దీనికి ప్రేరేపకులు కాంగ్రెస్‌వారేనని మరొకసారి అన్నారు; కాదుకాదు మోహనరంగా హత్య పర్యవసానంగా మిన్నంటిన ప్రజల కోపాగ్ని కూడా ఒక కారణమన్నారు. చాలేదంతా, తమ మిత్రపక్షాలను కూడా కలుపుకొని ఈ విధంగా కాంగ్రెస్‌మీద ఆరోపణలు చేసి, తన అసమర్థతను కప్పిపుచ్చుకొని, ప్రజల దృష్టిని మరలించడానికి, అందులో ఒక కులంవారిని కాంగ్రెస్‌కు దూరంచేయడానికి ప్రభుత్వం విశ్వప్రయత్నం చేస్తున్నది. ఇవి ఎట్లావున్నా ప్రభుత్వం కాదనలేని తిరుగులేని నిజం ఒకటుంది: శాసనసభ్యుడైన మోహనరంగా ప్రాణాన్ని కాపాడలేకపోయింది నిజం; అమాయకులు, నిరపరాధులైన వ్యక్తుల ఆస్తులను దోపిడీచేస్తుంటే, అగ్నికి ఆహుతిగావిస్తుంటే తగిన పోలీస్ బలాన్ని ప్రయోగించి అరికట్టడానికి ప్రయత్నించలేకపోవడం, కనీసం మంటలు ఆర్పడానికి అగ్నిమాపక దళాన్ని సైతం పంపలేకపోవడం నిజం; దాదాపు తొమ్మిదిరోజులపాటు నాలుగు జిల్లాలను కర్ఫ్యూ- కాల్పుల అంధకారంలో, ఆ జిల్లాల ప్రజలను భయం గుప్పిటిలో పెట్టింది నిజం; రాష్ట్రంలో అసలు కులం కార్చిచ్చును పెట్టింది నిజం. ఈ నిజాలన్నిటిని కప్పిపెట్టి ఎదుటివారిని నిందించడం, న్యాయం పేరుతో తమపార్టీ వ్యతిరేకుల మీద కక్షతీర్చుకోడానికి పూనుకోవడం అన్యాయం.

తాను రాజీనామా ఇవ్వవలసిన అవసరంలేదని, రాజీనామా ఇవ్వబోనని గుంటూరులో విలేకరులకు చెప్పిన హోంమంత్రి కోడెల శివప్రసాదరావు హైదరాబాదుకుపోయి ప్రభుత్వ విఫలతకు నైతికబాధ్యత తన నెత్తిన వేసుకుంటూ రాజీనామా పత్రాన్ని ముఖ్యమంత్రి చేతిలో పెట్టాడు. మోహనరంగా హత్యానేరంలో మొదటిముద్దాయిగా పేర్కొనబడిన శాసనసభ్యుడు దేవినేని రాజశేఖర్ పోలీసుకు లొంగిపోయిన ప్రహసనం అత్యంత ఆసక్తిదాయకంగావుంది. మూడురోజులలోపల లొంగిపోకుంటే పార్టీనుండి గెంటివేస్తామని తెలుగుదేశం పార్టీ అధిపతి 'అల్టిమేటం' ఇవ్వడం; ఆ గడువు అయిపోతున్న ఆఖరుక్షణంలో ఆయన మూడుపేజీల సంజాయిషీతో, రామారావు పట్ల, పార్టీపట్ల భక్తి ప్రపత్తులు ప్రకటిస్తూ, ఇద్దరు పెద్దలను వెంటపెట్టుకొనిపోయి హైదరాబాదులో పోలీస్ కమీషనర్‌వద్ద లొంగిపోవడం... ఎంత నాటకీయంగావుందో ఆలోచించి తీరాలి.

వీటినిబట్టి తేలుతున్నదేమిటి: శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభుత్వం విఫలమైనదని హోంమంత్రి అంగీకరించాడు. శాంతి భద్రతల బాధ్యుడు శివప్రసాదరావుకాదు; ఆ శాఖను నిర్వహిస్తున్న సర్వాధికారి ముఖ్యమంత్రి రామారావు. విఫలత కారణంగా వైదొలగితే రామారావుగారే రాజీనామా ఇచ్చి తప్పుకోవాలి; శివప్రసాదరావు ఒక్కడేకాదు! హత్యానేరంలో లొంగిపొమ్మని పార్టీ శాసించడం, దాన్ని ముద్దాయి తుచ తప్పక క్రమశిక్షణగల సైనికుడుగా శిరసావహించడం ఇప్పుడు తప్ప, మున్నెన్నడూ వినలేదు, కనలేదు. దోపిడి, గృహదహనాలను వారితో ఒక పథకం ప్రకారం చేయించారని తెలుగుదేశం నిరాధారంగా ఆరోపిస్తున్నది; మోహనరంగా హత్య ముఖ్యమంత్రికిగాని, తెలుగుదేశం అగ్రనాయకులకుగాని తెలిసి ఒక పథకం ప్రకారం జరిగిందని, ముద్దాయి కనుసన్నలలో ఇది జరిగిందని ఇతరులు ప్రత్యారోపణ చేయడం తప్పవుతుందా?

ఈ ఆరోపణలు, ప్రత్యారోపణలవల్ల ప్రయోజనంలేదు. అందరూ కలిసి రాష్ట్రంలో శాంతిని కాపాడడానికి, కులద్వేషాలను నిర్మూలించి స్నేహ సౌహార్ద వాతావరణాన్ని కల్పించడానికి, మోహనరంగా వంటి మరొక శాసనసభ్యుడు బలికాకుండా వుండడానికి; మొన్నటి విధ్వంసకాండ పునరావృతం కాకుండడానికి చర్యలు తీసుకోవాలి. ఆ గురుతర బాధ్యతను తెలుగుదేశం ప్రభుత్వం నిర్వర్తించగలదనే నమ్మకం ప్రజలలోలేదు!

జమీన్‌రైతు

6-1-1939

16 పేజీలు అణా

రామణా మీనన్‌గారి అస్తమయము

మద్రాసు ప్రభుత్వ న్యాయస్థానం వెనకొంలకాలా మంత్రిగా నుండిన కోటంగల్ రామణా మీనన్‌గారు మూడు మాసములనుండి వ్యాధితో బాధపడుచుండి మద్రాసులో స్వగృహమందు యీనెల తే 8 దీన రాత్రి 8-55 గంటలకు స్వర్గీయులైరను విషాదకరమైన వార్త విన్నవెంటనే హృదయము పరితపించని, దుఃఖించనివారు యీ రాష్ట్రమున యుండరు. 48 వ యేటనే వీరి ఆయుర్దాయము పూర్తియగుట చెన్న రాష్ట్ర దురదృష్టము.

కాంగ్రెస్ - కమ్యూనిస్టులు

త్రిపుర కాంగ్రెస్ వెళ్ళినట్లు ఎన్నికల్లో నెల్లూరుజిల్లా ఎన్నికలో [illegible] పి. సుందరయ్యగారు కమ్యూనిస్టు భావాలను కలిగివున్నారనే కారణంచేత వారిని [illegible] కోర్టులాడు. ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ సభాపతి దీనిని ఖండించారు. వైగాసులో గాంధీ మహాత్ముడు [illegible] పత్రికా విలేకరి హెచ్. వి. [illegible]గారితో సంభాషిస్తూ కమ్యూనిస్టులు చేస్తున్న కృషిని కొనియాడారు. సోషలిస్టులు, కమ్యూనిస్టులు మొదలగువారంతా చేస్తున్నదే ప్రచారమంతా ప్రజలను ఏకోన్ముఖం చేసి, ఒకే ఆశయం కలవారిగా చెయ్యగా నిలిచియుంది. వారి అభిప్రాయాలతో తాను

50 ఏళ్ల క్రితం ఈ వారం

ఏకీభవించకపోయినా వివిధ వాదముల దూరదూరంగా వుండుకొనుచున్న మిత్ర సమ్మేళనము పోగొట్టడానికి వారు చేస్తున్నదే కృషి ప్రశంసనీయముగా వుండగలదని తెలిపారు.

త్రిపుర కాంగ్రెస్ ప్రతినిధులు

త్రిపుర కాంగ్రెస్‌కు ఈ జిల్లానుండి పోటీ లేకనే త్రిపుర కాంగ్రెస్ ప్రతినిధులుగా ఎన్నికొనబడిరి.

(1) పి. గు. వెంకటసుబ్బారెడ్డి (2) మొల్ల [illegible] వెంకటకోటయ్య (3) అన్నాంభట్ల శ్రీరామమూర్తి (4) బెజవాడ వెంకటకృష్ణారెడ్డి (5) బెజవాడ రామకృష్ణారెడ్డి (6) రేబాల సుబ్బరామిరెడ్డి (7) [illegible]రెడ్డి (8) పి. రంగసుబ్రహ్మణ్యం (9) వి. రాఘవయ్యగారలు.

మున్సిపల్ ముచ్చట్లు

యూనాని హకీముకు పర్సనల్ అలవెన్సుగా యివ్వబడుచుండిన రు 30 లను తే 27-6-38 ది స్పెషల్ మీటింగులో కవున్సిలువారు తొలగించియుండిరి. ప్రభుత్వంవారు కవున్సిలు తీర్మానము ఆమోదించిరి.

* * *

మంత్రి రాజగోపాలాచారిగారు నెల్లూరు వచ్చినపుడు ఒక్క డాక్టరు చేత మునిసిపాలిటీవారు పెట్టబడిన ఆయుర్వేద ఆసుపత్రి నిర్వహణ ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపియుండిరి. దాని ప్రస్తుత ప్రభుత్వ ఆర్థిక పరిస్థితుల వలన తీసుకోడానికి వీలులేదని యీ వారంలో తెలిపారు.

కాంగ్రెస్ వృక్షం మళ్లీ చిగురిస్తుందా?

శ్రీ జలగం వెంగళరావుగారు ఎంతో పరిపాలనానుభవము, రాజకీయానుభవము వున్నా రాష్ట్రంలో కాంగ్రెసును సరిగా సంఘటితపరచలేకపోయారు. వివిధవర్గాల వారిని కూడగట్టుకొని రాలేకపోయారు. రామారావుగారి మాటల గారడీ మత్తునుండి ముఖ్యంగా అమాయకపు పల్లె జనాన్ని మేల్కొలపాలి. ఢిల్లీనుండి వాయుమార్గాన హైదరాబాదువచ్చి గాంధీభవన్‌లోకూర్చొని సభలుగదిని సమావేశపరచి నాలుగుమాటలు వల్లించిపోతే యిది జరిగేపనికాదు. క్రొత్త పి. సి. సి. అధినేత శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డిలో ఇప్పుడు కన్పిస్తున్న పరివర్తన, పరిపక్వత, ఆయన అనుసరిస్తున్న పంథాను గమనిస్తే రాష్ట్రంలో కాంగ్రెస్ వృక్షం మరల తప్పక చిగురిస్తుందన్న ఆశాభావం కలుగుతుంది. ఇతర నాయకులు, కార్యకర్తలు పాతవైషమ్యాలు మరచి పార్టీ క్షేమమే ధ్యేయంగా పెట్టుకొని పి. సి. సి. అధ్యక్షునితో సహకరిస్తే రాష్ట్రంలో కాంగ్రెస్‌కు మంచిరోజులు తప్పక వస్తాయి.

నెల్లూరు — కె. వెంకటేశ్వర్లు

నెల్లూరుటౌనులో కుక్కలబెడద

నెల్లూరు పట్టణం గ్రామసింహాలకు నిలయంగా మారిపోయింది. ముఖ్యమైన వీధుల్లో పిచ్చికుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. రాత్రిపూట రోడ్డుమీద నడవాలంటే, [illegible] భయంభయంగా వుంటున్నది. ఇప్పటికి కుక్కకాటుకు గురైనవారి సంఖ్య అసంఖ్యాకం! ఇకనైనా మున్సిపల్ అధికారులు శ్రద్ధతీసుకొని [illegible] నివారించాలని విజ్ఞప్తి.

నెల్లూరు — [illegible]

సూళ్ళూరుపేట బస్టాండు అధ్వాన్నం

మేజర్ గ్రామపంచాయతీగా వున్న సూళ్ళూరుపేట, [illegible] గొల్లదాయిగా వుంటున్నది. దాదాపు [illegible] కలిగివున్న ఈ గ్రామంలో ఆర్. టి. సి. బస్టాండు లేకపోవడంవల్ల ప్రయాణీకులు చాలా యిబ్బంది పడిపోతున్నారు. ఈ మార్గంలో దాదాపు అరవైబస్సులు రోజూ వెళుతుంటాయి. అదే సింగరాయకొండ పంచా-

జనవాణి

యతీ సమావేశంలో వున్న బస్టాండును పత్రి పరచి షెల్టర్‌ను ఏర్పాటు చేయించాలని తీర్మానించారు. కాని యిప్పటి వరకు ఆ తీర్మానాన్ని అమలుజరపలేదు. వెంటనే తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి.

సూళ్ళూరుపేట ఒక ప్రయాణీకుడు.

నెల్లూరులో ట్రాఫిక్ దుస్థితి

9-12-88 తేది జమీన్‌రైతులో మీరు 'టవునులో నడిరోడ్డే బస్టాండ్!' అనే విషయాన్ని గూర్చి చాలాచక్కగా వ్రాశారు. మీ భావాలతో [illegible] విజ్ఞత కల్గిన ఏ వ్యక్తి అయినా ఏకీభవిస్తారు. మీరు ఈ ట్రాఫిక్ [illegible] దుస్థితినిగూర్చి పలుమార్లు వ్రాస్తున్నప్పటికీ ఆర్. అండ్. బి. శాఖలోగాని, ట్రాన్స్‌పోర్టు శాఖలోగాని ఏమాత్రం మార్పు కన్పించడంలేదు. ఇక [illegible] అధికారులు, [illegible] గైకొని పరిస్థితిని చక్కదిద్దడం అవసరం.

కావలి — శ్రీపతి శ్రీనాథ్

రుచిలోనేకాదు, లాభాలలోను మధురమైనది

దానిమ్మ తోటల సాగు

ఇటీవలికాలంలో ఎక్కువమంది రైతులు సాం|ప్రదాయకంగా పండిస్తున్న పంటలను వదిలి ఇతర ఆదాయాన్ని, తక్కువ ఖర్చుతో స్వల్ప|క్రమంతో వచ్చే కొత్త పైరులను సాగుచేసేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు.

అటువంటి రైతులకు దీనిలో తియ్యగా, లాభంలోనూ మధురంగా కనిపించేది "దానిమ్మ సాగు".

దానిమ్మ స్వస్థలం పర్షియా. ప్రాచీన ఈజిప్టు, గ్రీసు, రోమను దేశీయుల సంస్కృతి సాం|ప్రదాయాంతో ముడిపడి వున్న పండు ఇది. దానిమ్మకు మానవుల కడుపులోని పురుగులను సంహరించే గుణమున్నది 18 వ శతాబ్దపు ఇంగ్లీషు మాంక్ 'ఆంగ్లికస్' గుర్తించారు. ఆ తరువాత దానిమ్మ పూర్తిగా |ప్రాచుర్యాన్ని కోల్పోయింది. మరలా 18 వ శతాబ్దంలో మనుషుల కడుపులోని పురుగులను సంహరించే గుణంతో దానిమ్మ వెలుగులోకి వచ్చింది.

దానిమ్మనుండి "|గెనాడిన్ సిరప్" ఉత్పాదిస్తున్నారు. అంతేగాక జామ్, జెల్లీలను వాణిజ్యపరంగా తయారు చేయవచ్చు.

సాహిత్యంలోకూడ దానిమ్మ కు ఒక ప్రముఖస్థానం వుంది. రోమియో జూలియట్‌లో షేక్స్పియర్ వైరంగిరీను వల్లిస్తూ "Nightly she sings on you Pomegranate tree" అని అంటాడు.

దానిమ్మ చాలామొండి చెట్టు. అనువల్ల దీనిని చౌడుభూములలోను, గులకరాళ్ళు

వి. ఆనందం
డాక్టర్
సిద్దారెడ్డి ఈశ్వరరెడ్డి
(వ్యవసాయ విశ్వవిద్యాలయం,
రాజేంద్రనగర్)

ఉన్న భూముల్లోకూడ చక్కగా సాగుచేయవచ్చు. క్షార లక్షణాంగల నేలలను కొంత వరకు తట్టుకొంటుంది. సారవంతమై, లోతు ఎక్కువగాయున్న భూములలో దానిమ్మ విరగకాస్తుంది.

దానిమ్మలో ఇటీవల అధికదిగుబడినిచ్చే పలురకాలకు సృష్టించారు. వాటిలో కొన్ని ఇవి.

గణేష్

ఇటీవలికాలంలో నెల్లూరు జిల్లాలో సంచలనం సృష్టిస్తూ దానిమ్మ మొక్కలు అమ్మే రైతులపాలిట కల్పతరువుగావున్న రకం ఇది. దీనికాయ పైతోలు పసుపు, ఎరుపు రంగుల కలయికతో ఉంటుంది. గింజపై కండ లేత గులాబి లేక ఎరుపు రంగులో వుంటుంది. ఒక్కొక్క పండు సరాసరిన 176 గ్రాములు బరువు తూగుతుంది. ఒక్కొక్క చెట్టు 16 కిలోల దిగుబడిని యిస్తుంది. దీనిలో వుండే సుగుణ ఏమిటంటే విత్తనం మెత్తగాయుండి, తినేందుకు అనువుగా వుంటుంది.

మస్కట్

దీనితోలు పసుపు ఎరుపు రంగుల మిశ్రమం. విత్తనం గట్టిగావుంటుంది. పండు ఒక్కొక్కటి 860 గ్రాముల బరువు తూగుతాయి.

జోద్‌పూర్ రెడ్

ఈ రకపు కాయల తోలు లేత ఆకుపచ్చ రంగులో వుండి ఎర్రని మచ్చలుకల్గి వుంటాయి. గింజపై కండ లేతగులాబి రంగులో వుంటుంది. పండు సరాసరిన

—కొరవ 8వ పేజీలో

స్పెషల్ టీచర్లందరికీ పర్మినెంట్ ఉద్యోగాలు?

నెల్లూరు జిల్లాలో 398 రూపాయల కన్సాలిడేటెడ్ జీతంపైన పనిచేస్తున్న స్పెషల్ తెలుగు పండితులను, పి. ఇ. టి. లను ప్రస్తుతం ఖాళీగావున్న సెకండరీ గ్రేడ్ పోస్టులలో నియమించేందుకు ప్రభుత్వం త్వరలో ఉత్తర్వులు యివ్వేందుకు నిర్ణయించిందని ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సమాఖ్య జిల్లా కార్యదర్శి శ్రీ సి. వైకుంఠరావు తెలియజేస్తున్నారు.

ప్రస్తుతం శిక్షణపొందుతున్న స్పెషల్ టీచర్లకు ట్రైనింగ్ కాలంలో జీతాలు చెల్లించడానికి క్రమబద్ధంగాని అదు వేలమంది స్పెషల్ టీచర్లకు రెగ్యులర్ స్కేలు ఇవ్వేందుకుకూడా ప్రభుత్వం అంగీకరించిందని, 88-89 సంవత్సరానికి ఆపరేషన్ బ్లాక్‌బోర్డు పథకం క్రింద జిల్లాలోని పన్నెండు మండలాలకు మూడు వందలా రెండు సెకండరీ గ్రేడు పోస్టులను మంజూరు చేసేందుకుకూడా ప్రభుత్వం తగినచర్యలు చేపట్టనున్నదని శ్రీ వైకుంఠరావు తెలియజేస్తున్నారు.

సింహపురి

విద్యార్థి దుర్మరణం

న్యూఇయర్ సందర్భంగా అతివేగంతో స్కూటర్ నడిపిన ఓ విద్యార్థి దుర్మరణంపాలైనారు. కోచింగ్ సెంటర్‌లో చదువుతున్న సత్తిరాజు (22) అనే ఈ విద్యార్థి 31 రాత్రి అర్థరాత్రి తర్వాత నూతన సంవత్సరంలో తన మిత్రులను కలుసుకోడానికి స్కూటర్‌ను వేగంగా నడుపుతుండినాడట. ఆర్. టి. సి డిపో వద్దకు వచ్చేసరికి రోడ్లో నిలబడివుండిన లారీకి స్కూటర్ హ్యాండిల్ తగిలి క్రింద పడిపోయాడట. ఆవేగంలో జరిగే ప్రమాద ఫలితం చెప్పాలా - సత్తిరాజు అక్కడికక్కడే మరణించాడు. అతనితోపాటు స్కూటర్‌పైద ప్రయాణిస్తుండిన అతడి మిత్రుడికి గాయాలుమాత్రం తగిలాయట.

సంతాపం

సరికొత్త ప్రయోగాలతో రాసికన్నా వాసికి ప్రాముఖ్యతనిచ్చి చిరస్మరణీయమైన పాటల్ని రచించి తన ప్రత్యేకశైలిని వినిపించినకవి మోదుకూరి జాన్సన్ మరణం తీరని లోటని 'స్పందన' సాహితీ సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ సి. నారాయణరావు పేర్కొన్నారు. జాన్సన్ మరణానికి 'స్పందన' తన ప్రగాఢసంతాపం తెలియజేసింది.

సర్వోదయ కాలేజి విద్యార్థుల ఆందోళన

సర్వోదయ కాలేజిలో ఇంతవరకు హాస్టల్ సీట్ల జాబితాను ప్రకటించనేలేదట. రెన్యువల్ స్కాలర్‌షిప్పులను కూడా ఇంతవరకు చెల్లించలేదని కాలేజి విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. కాలేజి యాజమాన్యం వెంటనే ఈవిషయమై తగినచర్య తీసుకుని పరిష్కరించాలని వారికోర్కె.

ముగిసిన జనవిజ్ఞానవేదిక

జనవిజ్ఞానవేదిక అధ్వర్యంలో గత నెం రోజులుగా నెల్లూరులో జరిగిన సైన్సు మహోత్సవాలు ఇటీవల ముగిశాయి. ఈ ముగింపు సభ వేదికలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ డైరెక్టర్ డాక్టర్ పి. రామచంద్రారెడ్డి, వి ఆర్. కళాశాల అధ్యాపకులు శ్రీ శివ|ప్రకాశం, డాక్టర్ అజయ్ కుమార్ పాల్గొన్నారు. వివిధపోటీల్లో గెలిచిన విద్యార్థులకు డి. ఇ. ఓ. శ్రీ [illegible]



కాస్మో కమ్యూనికేషన్స్ సంస్థ రూపొందించిన ఆధునిక ఎలక్ట్రానిక్ సమాచార పరికరాలు.

ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలలో దేశప్రసిద్ధి సంపాదించిన నెల్లూరీయుడు శ్రీధర్ రెడ్డి

చదువు పూర్తికాగానే సేద్యం చేసుకోవడమో, ఉద్యోగం వెతుక్కోవడమో అలవాటైన నెల్లూరు యువకులలో ఇటీవల వస్తున్న మంచి మార్పుకు శ్రీ కనుమూరు శ్రీధరరెడ్డి ఒక చిహ్నంపండవారు. 29 ఏళ్ళ శ్రీధర్ రెడ్డి అధునాతన ఎలక్ట్రానిక్ సమాచార పరికరాల రూపకల్పన, ఉత్పత్తిలో సాధించిన విజయాలు, సంపాదించిన ఖ్యాతిచూస్తే ఆశ్చర్యమేస్తుంది!

కనుమూరు శ్రీధర్ రెడ్డి నెల్లూరీయుడు; వి. ఆర్. కాలేజి మాథ్స్ లెక్చరర్ శ్రీ సుందరరామరెడ్డి తనయుడు; ఇంటర్మీడియట్ వరకు చదువు సంధ్యలు సాగింది నెల్లూరులోనే. తర్వాత మద్రాసు ఐఐటిలో ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌లో పట్టాతీసుకున్నారు. అవెంటనే బెంగుళూరులోని ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్‌లో ఉద్యోగం దొరికింది. అక్కడ నాలుగేళ్ళు పనిచేశారు.

ఆ సమయంలో జరిగిన ప్రారంభించిన రైల్వే, రోడ్డు ట్రాఫిక్ సిగ్నల్స్‌కు రిమోట్ కంట్రోలు పరికరాల ఉత్పత్తి విభాగానికి శ్రీధర్ రెడ్డి ఇన్‌చార్జి అయ్యారు. అధునాతన ఎలక్ట్రానిక్స్ పరికరాల రూపకల్పన, తయారీలో అతడికి అపారమైన

పరిచయం

అనుభవం. ఆ సువర్ణావకాశాన్ని అందిపుచ్చుకొని వదంటే పదినెలల్లో కోటియాభై లక్షల ఫ్యాక్టరీని ఉత్పత్తిదశకు తీసుకుని వచ్చారు.

ఆదేసమయంలో ప్రధాని ప్రత్యేక సలహాదారు శ్రీ శ్యామ్ పిట్రోడా మానసపుత్రిక అయిన "సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్" (సి-డాట్) "ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ ఆటోమాటిక్

—కొరవ 8వ పేజీలో

పద్యాలు-గేయాలు

చరమాంకం..

తెలుగు నాటకం!
నరహంతలు
దురహంకారులు
పన్నిన కుటిలనీతి
రాజకీయ వ్యూహం
నిరాహారదీక్షలో
నిశ్శబ్దంగా నిద్రిస్తున్న
వ్యక్తిని; శాసనసభ్యుని
దారుణ హత్యాకాండ!
వ్యక్తిగా నేలకొరిగిన
కోదండరామసింహం; యువకిశోరం
వంగవీటి మోహనరంగా
శక్తిగా మారిన
చెలరేగింది
చైతన్య హేలలా
విజృంభించింది
విప్లవాగ్ని జ్వాలలా
నిజం తెలిసి
కన్ను విప్పి
కదిలించిప్పుడు
అడుగోట్ల
ఆంధ్ర ప్రజానీకం!
జన్మ మెత్తిన జరిగిన
తెలుగు నాటకానికిది
......చరమాంకం!!

—కొరవ 10వ పేజీలో

ఇంజనీర్ల పాతపాపం పండింది!

[illegible] 33 మంది ఇంజనీర్లు, 28 మంది కాంట్రాక్టర్లు [illegible] ప్రత్యేక న్యాయస్థానం జైలు శిక్ష విధించింది. [illegible] అవినీతి చరిత్రలో, అనుకున్నట్టే [illegible] ప్రభుత్వ కార్యాలయాల [illegible] ఎవ్వరూ, ఎవరూ ఊహించని వింత సంఘటన. [illegible] గుణపాఠం తను అన్నపాళ్ళని [illegible] ఉద్యోగులకు [illegible] పనిబడి తీర్పు.

1980-81 సంవత్సరకాలంలో నెల్లూరు విద్యుత్తుశాఖలో 'జంగిల్ క్లియరెన్స్' పేరుతో జరిగిన ధన దుర్వినియోగంలో నిందితులుగా [illegible] ఏ.సి.బి. దాఖలు చేసిన కేసుపై న్యాయమూర్తి శ్రీ ఎ. హనుమంతు 31 తేది ఈ తీర్పు చెప్పారు. 60 లక్షల రూపాయల విలువ కల్గిన 486 పనులను నామినేషన్లపై కాంట్రాక్టర్లకు ఇచ్చి, తప్పుడు రికార్డులు సృష్టించి బిల్లులు చెల్లించటం వల్ల 8 లక్షలా 88 వేలా 51 రూపాయలు దుర్వినియోగమైనట్లు రుజువైందని న్యాయమూర్తి భావించారు. ఈ న్యాయంలో నేరం మోపబడిన ఇంజనీర్లు, కాంట్రాక్టర్లందరూ ముద్దాయిలేనని నిర్ణయించారు న్యాయమూర్తి.

ఇంజనీర్లందరికీ ఏడేసి సంవత్సరాల జైలుశిక్ష, మూడువేల జరిమానా; కాంట్రాక్టర్లకు ఐదేసి ఏళ్ల జైలుశిక్ష, రెండు వేల జరిమానా విధించారు. [illegible] కాలంలో అనుభవించాలని ఆదేశించారు. [illegible] ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు [illegible] సంవత్సరాల శిక్ష [illegible]

> జంగిల్ క్లియరెన్స్ పేరుతో దోపిడీ చేసిన 33 మంది ఇంజనీర్లు 28 మంది కాంట్రాక్టర్లకు జైలుశిక్ష

వలసివుంటుంది. ముద్దాయిలందరూ 31తేది నాయంత్రమే తమకు పడిన జరిమానాలు చెల్లించి, బెయిల్‌పై విడుదల అయ్యారు.

జడ్జిమెంట్‌లో న్యాయమూర్తి ఒక ఎస్. ఇ., ఐదుగురు ఇ. ఇ. లు, 38 మంది డిప్యూటీ ఇ. ఇ. లు, 38 గురు ఎ. ఇ. లు, 28 మంది కాంట్రాక్టర్ల [illegible] కాని, కేసుకు సంబంధించిన ఫైలులో 33 మంది ఇంజనీర్లు 28 మంది కాంట్రాక్టర్ల పేర్లు మాత్రమే వున్నాయి. ఎ.సి.బి. [illegible] సంఖ్య కూడా సరే! అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ సేతు మాధవరావు కూడా [illegible] సంఖ్యనే ధృవీకరించారు. పొరపాటు ఎక్కడ జరిగిందో తెలియదు గాని, దినపత్రికలు కూడా 79 మంది ఇంజనీర్లకు శిక్ష అని ప్రచురించడంతో ప్రజలలో కలవరం కల్గింది!

న్యాయమూర్తి శ్రీ హనుమంతు తన తీర్పులో ఇంజనీర్లపై చాలా తీవ్రమైన చురకలే వేశారు. "అవినీతి పరులైన అధికారి సమాజానికి పీడపురుగు వంటివారు. ఇటువంటి అవినీతి సంఘటనలు [illegible] సర్వసాధారణమే అయినా, ఎప్పుడో కాని ఇవి వెలుగులోకిరావు; నిజాయితీ చిత్తశుద్ధి కల్గిన ప్రభుత్వ సేవకులున్నప్పుడే సమాజ సంక్షేమం సాధ్యం. నేరానికి పాల్పడినాడని రుజువైన ప్రభుత్వోద్యోగి పట్ల కోర్టులు సాత్విక ధోరణిలో వ్యవహరించడం పొరపాటు. వారిని కఠినంగా శిక్షించడమే ధర్మం" అన్నారు న్యాయమూర్తి.

ఈ దుర్వినియోగం సంఘటనను రాష్ట్ర శాసన సభలో ప్రస్తావించిన ఎమ్మెల్యే శ్రీ కె. వి. సుబ్బారెడ్డిని ఆయన ప్రస్తుతించారు.

ఈ తీర్పు ఒక్క విద్యుత్తు అధికార్లలోనే కాదు. మొత్తం ప్రభుత్వోద్యోగులలోనే సంచలనం సృష్టించింది. ఏ.సి.బి. కేసులలో [illegible] ప్రభుత్వోద్యోగులకు శిక్షపడడం మామూలే అయినా [illegible] ఇంత పెద్ద సంఖ్యలో అధికార్లకు, కాంట్రాక్టర్లకు శిక్షపడిన సంఘటన రాష్ట్రంలోనే కాదు, దేశంలోనే ఇదే ప్రథమమని చెప్తున్నారు. [illegible] తను అన్నపాళ్ళని [illegible] ఉద్యోగులు, అధికార్లు ఈ వార్తతో [illegible]

[illegible] ఎ.సి.బి., [illegible] చూపించారు. [illegible] ఈ తీర్పు మరింత గుణపాఠం.

[illegible] 1980-81 సంవత్సరకాలంలో విద్యుత్తుశాఖలో జంగిల్ క్లియరెన్స్ పేరుతో జరిగిన దోపిడీ చాలా తక్కువ, సిద్ధ అర్ (స్ట్రెంగ్తెనింగ్ [illegible]) పనులు, [illegible]

—10వ పేజిలో

పెండ్లిండ్లు

ప్రిన్సిపాల్ కుమారుడు

తన అధిపత్యంద్వారా తన సంస్థకు ఎనలేని ప్రతిష్టను చేకూర్చడమేగాక, తాను అత్యంత గౌరవపాత్రుడైన విద్యాసాగర్ ఇంజనీరింగు కాలేజి ప్రిన్సిపాలు, బంగారానికి తావిఅబ్బినచందంగా, విద్యార్థిక్షతకు నిగర్వత నిరాడంబరత సంస్కారశీలత చేకూర్చుకున్న సర్వప్రియుడు డాక్టర్ జి. గోపాలరెడ్డి తనయుడు, అమెరికాలో ఎం. ఎస్ చేస్తున్న ఆనంద్; నెల్లూరు-శ్రీ ఆర్. సుధాకర రెడ్డి తనయ శ్రీలక్ష్మి కళ్యాణం డిసెంబరు 30 తేది నెల్లూరు టి.టి.డి.లో జరిగింది.

తొక్కిడిగాని వెర్రిగాని లేకుండా దాసి కంటే వానిలో చెప్పుకోదగిన ఆహూతులతో నీటుగా, ప్రశాంతంగా, చక్కగా వుట్టింది వివాహవాతావరణం.

పోట్లపూడి పెండ్లి

బహుశా ఆ గ్రామంలో ఫస్టు గ్రాడ్యుయేటు; గౌరవప్రదమైన వ్యవసాయ వృత్తిని, పుట్టిపెరిగిన గ్రామీణ వాతావరణాన్ని వదలని విద్యావంతుడు; రాజకీయాలు ప్రజాసేవలు పదవులు వంటి ధాందసాలకు వ్యామోహాలకు లోనుగాని ఒడిదుడుకులులేని మిత్రుడు శ్రీ మారంరెడ్డి రమణారెడ్డి కుమారుడు శ్రీధర్; కొత్తపాళెం శ్రీ రామిరెడ్డి సుబ్బారెడ్డి కుమార్తె రమ వివాహం 30 తేది నెల్లూరు టవునుహాలులో జరిగింది.

హెడ్మాస్టరు కుమార్తె

జిల్లాలోఅతిపురాతనమైనది, అతిపెద్దది అయిన వి.ఆర్. హైస్కూలు హెడ్మాస్టరు, దక్షపాలనతో వివాదారహితునిగనివ్వకి శ్రీ బెజవాడ [illegible] పూర్ణయ కుమార్తె [illegible] (ఎం.ఎస్‌సి.); [illegible] సైంటు ఇంజనీరు శ్రీ [illegible] కుమారుడు శ్రీనివాసులురెడ్డి బి. టెక్. వివాహం 30 తేది నెల్లూరు శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో జరిగింది.

హైదరాబాదు వివాహం

కావలి-శ్రీ కేతిరెడ్డి రామకోటారెడ్డి సోదరుడు; తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం, హైదరాబాదు-కేంద్రీయవిశ్వవిద్యాలయం రిజిస్ట్రారుగా అందరి గౌరవాదరాలు పొంది, విద్యారంగంలోని కుళ్ల రాజకీయాలతో హృదయావేదనకు గురియై, గుండెపోటుతో హఠాన్మరణానికి గురియైన డాక్టర్ కె. సి. రెడ్డి పుత్రిక, ఇంజనీరింగ్ పట్టభద్రురాలు రమవిజయశ్రీ; వరంగల్లు శ్రీ సి. రమణారెడ్డి పుత్రుడు అమెరికాలో [illegible] విద్యాభ్యాసం చేస్తున్న యువకుడు సీతారామరెడ్డి పరిణయం డిసెంబరు 21 తేది హైదరాబాదు బేగంపేటలోని [illegible] 'బ్రిల్' ప్రాంగణంలో జరిగింది.

అత్యంతగా వైభవమైన వివాహమైనా, అనేక సంఖ్యలో హాజరైన పెద్దలనుచూస్తే డాక్టర్ కె. సి. రెడ్డి ఎంత కీర్తిని కూడబెట్టిపోయారా అనిపించింది.

ఇద్దరూ ఇంజనీర్లు

పెళ్ళికొడుకిద్దరూ డాక్టర్లుకావడం, వధూవరులిద్దరూ ఇంజనీరింగు పట్టభద్రులు కావడం ఈ వివాహ విశేషం.

నెల్లూరు ప్రభుత్వ ప్రసూతి వైద్యాలయం (జూబిలీ హాస్పిటల్) సూపరింటెండెంటు, ప్రసూతిలో పేరుపొందిన డాక్టరు వి. గురుదేవి - వైద్యవృత్తికంటే రాజకీయ [illegible] పవిత్రమైనదని, ప్రయోజనకరమైనదని, ఉత్తమమైనదని, సార్థకమైందనినాటోటు [illegible] మనిషి పాటించినట్టిఖ్యాతిగా ఆయన డాక్టర్ ఎ. [illegible] ప్రజారనాయుడు కుమార్తె వెంకటేశ్వరి

—10వ పేజిలో

ఆత్మకూరు రైతుసంఘం ఆదర్శం

ప్రయోగాత్మకంగా ప్రారంభించిన ఆత్మకూరు సిండికేట్ రైతు సేవా సహకార సంఘం - సహకార సంస్థలన్నింటికీ ఆదర్శప్రాయంగా తయారౌతుంది. 1978లో సిండికేట్ బ్యాంకు ఆధ్వర్యంలో ఈ సంస్థను స్థాపించారు. మామూలు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలాగే కాకుండా, దీన్నొక స్వయం ప్రతిపత్తి కల్గిన సంస్థగా తీర్చిదిద్దారు. ప్రారంభం నాడు ఇందులో 891 మంది సభ్యులు మాత్రం వుండేవారు. క్రమబద్ధమైన నిర్వహణ, నిజాయితీ కల్గిన పరిపాలనలతో రైతులను ఆకర్షించడంతో ఇప్పుడు ఆ సంఖ్య 4 వేలకు చేరుకుంటున్నది! రైతులకు పంట రుణాలు, ఎరువులు, మందులు సకాలంలో, సక్రమంగా ఇవ్వడమే కాకుండా, స్థానికంగా ఎన్నో మంచి పనులు చేపట్ట గల్గుతున్నారిప్పుడు. ఇన్ని చేసీ ఈ సంస్థకు ఈ ఏడాది లక్షా 30 వేల రూపాయల లాభం వచ్చింది.

మొన్న 30 తేది సంఘం సర్వసభ్య సమావేశం, 12 వార్షికోత్సవసభ ఒకేసారి జరిగాయి. సంఘాధ్యక్షుడు శ్రీ గుండాల రమణారెడ్డి అధ్యక్షించారు. డైరెక్టరు శ్రీ ఇందూరు వెంకటయ్య, కొండూరు రైతులు మాట్లాడారు. శ్రీ జె. నాగరాజు స్వాగతం పల్కారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. [illegible]

జిల్లావార్తలు

శ్రీనివాసరావు సేవాభావాన్ని పక్షలందరూ ప్రశంసించారు. సంస్థ స్వంత నిధులనుండి ఆత్మకూరు హైస్కూలులో 10 తరగతిలో అత్యధిక మార్కులు తెచ్చుకున్నవిద్యార్థికి వెయ్యిరూపాయల పారితోషికం; స్థానిక [illegible] మంచినీటి వసతికి ఒక మోటారు ఇవ్వడానికి సమావేశం తీర్మానం చేసింది. అకౌంటెంట్ శ్రీ సి. [illegible] రెడ్డి వందనసమర్పణచేశారు.

స్వాతంత్ర్య చరిత్ర తెలుపండి

నెల్లూరు జిల్లా స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రను సమగ్రంగా రూపొందించడానికి జిల్లాలోని స్వాతంత్ర్య సమరయోధులందరూ సహకరించాలని కావలి జవహర్ భారతి కళాశాలలో ఇటీవల జరిగిన సమావేశంలో కమిటీ కన్వీనర్, సర్వోదయ కళాశాల లెక్చరర్ శ్రీ టి. వెంకటేశ్వరరావు తెలియజేశారు. నాటి స్వాతంత్ర్య యోధుల వివరాలు, వారి అధీనంలో వున్న పత్రాలు, వారి అనుభవాలు జిల్లాలోని స్వాతంత్ర్య సమరయోధులు లేక వారి సమీప బంధువులు, వివరాలు తమ అధీనంలోని స్వాతంత్ర్య సమర చరిత్రకు కోవ్వరే వివరాలను టి. వెంకటేశ్వరరావు [illegible] సర్వోదయ కళాశాల నెల్లూరుకు అందజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో ఆంధ్రా యూని[illegible]

—11వ పేజిలో

నెల్లూరు నలుచెరగుల్లో
విమర్శకుడు

జనార్దనరెడ్డి

పిసిసి అధ్యక్షుడు శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి నెల్లూరుజిల్లా పర్యటన రద్దయింది. 6, 7 తేదీలలో ఆయన కోవూరు అసెంబ్లీ నియోజకవర్గంలో పాల్గొనవలసి వుండింది. అయితే రాష్ట్ర రాజకీయ పరిణామాల దృష్ట్యా ఢిల్లీకి వెళ్ళవలసిరావడంతో ఆ పర్యటన రద్దు చేసుకున్నారు.

జిల్లా మంత్రికి ఎమ్మెల్యేల చీవాట్లు

నెల్లూరుజిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీ వి. వి. మోహనరెడ్డిని ఇటు ఎమ్మెల్యేలుగా వున్నసిద్ధిరెడ్డి, రామన్నకృష్ణారెడ్డి, ఎల్లి దుర్గా ప్రసాద్ పరుష ఆసభ్యంగా తూలనాడినట్లు తెలుస్తూంది. 31 తేది ఉదయం ఆర్ అండ్ బి అతిథి గృహంలో పెద్దపు మంత్రిని కలిసి నోటికొచ్చినట్లు తిట్టారట. తామడిగిన పనులు చేయించలేదన్నది వీరి కోపకారణమట. అమ్మవృద్దికి పెట్టిన నిరాహార దీక్షలో వున్నవారు ఆటు వంటి భాష వాడకూడదని దేగా నారసింహా రెడ్డ్యాములు వారించబోయినా వినిపించుకోలేదట.

అంతకు క్రితం రోజు జరిగిన జిల్లా తెలుగుదేశం కమిటీ సమావేశంలో ఒక ప్రసిద్ధ జన్ యజమాని, కొండేపు మండల రాష్ట్రమంత్రి కూడా మంత్రిని అదే ధోరణిలో తిట్టారట. చిన్న ఆయన రావుపారా యణ శిష్యుల్రం ఆ యన్ను సన్మానం మామూలైన భాషలో దుయ్యబట్టి వదిలేసారట. ఆదే దశను జరిగిన పెద్ద గొడవ వల్ల మంత్రిగారు ముఖసివేయారట!

అందరి వారికాలూదూసి పోస్టింగ్ చెప్పే మోహనరెడ్డిగారు, తనకు నెల్లూరులో ఎను రచనలోను పదవులన్నీ ముందుగా వచ్చి గట్టిలేకపోయినట్లున్నారు. ఇటు అధికారులలో, ఆటు ఎమ్మెల్యేలలో, మంత్రుల వర్గంలో తనకు గట్టిపోరాట విలువ కూడా లేనప్పుడు ఆయన తగుదునమ్మా అని జిల్లాకు రావడమెందుకు? ఇలా వారి చేత తిట్లు తినడమెందుకు?

తెలుగుదేశంలో మంత్రులుగతి బంట్రోతులకంటే హీనమైపోతున్నదండీ. పాపం!

దొర్నాల పోలీస్ స్టేషన్ పై రాజమోహనరెడ్డి దాడి

ఉదయగిరి సర్కిల్ పరిధిలోని దొర్నాలం పోలీసు స్టేషన్ పై 8వతేది సాయంత్రం ఉదయగిరి ఎమ్మెల్యే శ్రీ రాజమోహన రెడ్డి దాదాపు రెండువందల మందితో గుంపుగావెళ్ళి దాడిచేశారట. పదమటి నాయుడుపల్లె గ్రామకక్షలకు సంబంధించిన ముగ్గురు కాంగ్రెసీయులను పోలీసులు అరెస్టుచేసి లాకప్‌లో పెట్టారట. వారిని వదలమని అడిగితే పదిమంది పెద్ద నిరాకరించారట. దానితో ఆవేశపరుడైన రాజమోహన రెడ్డిగారు నేరుగా స్టేషనుకు వచ్చి అక్కడి ఆఫీసరును, ఏఎస్సైని ఒకరిని ఒకటి తోపాడట. ఆ సమయంలో స్టేషన్ లో ఉద్యోగి జరిపినట్లు పుకారు వచ్చింది. ప్రతి ఘటన లేకుండా పోయిందట. పోలీసులు దండిగావున్నా, దానిని చిలాపించకోయువుండే పెద్దమనిషి జరిగివుండేది.

ఈ సంఘటన జరిగినరోజు ఎస్. పి. శ్రీ పూర్ణచంద్రరావు సెలవులో వున్నారు. ఆయనవల్ల ఏ క్షణం చర్య తీసుకున్నట్లు లేదు. ఎమ్మెల్యేపై కేసుమాత్రం పెట్టడం లేదట. రాజమోహనరెడ్డిగారు యాంటిసిపేటరీ బెయిల్‌కు దరఖాస్తు చేసినట్లున్నారు.

నాయుడుపల్లెలో చాలాకాలం నుండి గ్రామకక్షలున్నాయి. ఓబులరెడ్డి అనేఆయన తెలుగుదేశం, పోలిరెడ్డి అనేఆయన కాంగ్రెస్ అట. ఇద్దరూ ఒకసారి నాటుతుపాకులతో కాల్చుకున్నారట; నాటుబాంబులు విసురుకున్నారట. తరచు ఘర్షణ పడుతుంటారట. ఎస్. పి. గారు ఒకసారి స్వయంగా కేసు పరిశీలించి గ్రామంలో పోలీసు పికెట్ పెట్టించారట. అయినా ఆ కక్షలు చల్లారినట్లులేదు. ఇప్పుడు ఇరుపక్షాల వారినుండి దొంగ తుపాకులు, బాంబులు స్వాధీనం చేసుకునేందుకు పోలీసు ప్రయత్నిస్తున్నట్లుంది. ఇద్దరిలో ఒకవర్గం వారినే అరెస్టు చేయడంవల్ల ఎమ్మెల్యే ఆగ్రహించి ఈ దాడి జరిపినట్లున్నారు.

విద్యాధికుడు, సంస్కారవంతుడు, కాంగ్రెస్‌వాడి అయిన రాజమోహనరెడ్డి ఇంత నిర్బాధ్యంగా ప్రవర్తించివుండకూడదు.

కాంగ్రెస్ దీక్షలు

తెలుగుదేశం హత్యారాజకీయాలు, అరాజకం అదుపులో పైఫల్యాలకు నిరసనగా 9 తేది అన్ని మండల కేంద్రాల్లో కాంగ్రెసువాదులు నిరాహార దీక్షలు చేసి, సభలు నిర్వహిస్తారట. డిసిసి అధ్యక్షుడు శ్రీ కె. వి. సుబ్బారెడ్డి చెప్పారు.

మరణాలు



హిమైజా అధిపతి శ్రీ గోగినేని వెంకటేశ్వరరావు (64) అస్వస్థులుగా వుండి 4 తేది మద్రాసులో మరణించారు. భోగ భాగ్యాలను అనుభవించిన వ్యక్తి శ్రీ వెంకటేశ్వరరావు. ఎన్నో దానధర్మాలు చేసిన ఆజ్ఞాత దాత.

వారి కుటుంబానికి మా సానుభూతి.

సత్వంత్ కేహార్‌లను ఉరిదీశారు!

నెల్లూరు కోర్టు లారులా వివేక అమ్మగా ఆరాధింపబడిన ఇందిరా గాంధీని తుపాకీగుండ్లతో దారుణంగా చంపిన శిక్కు మతోన్మాదులు సత్వంత్‌సింగ్, కేహార్‌సింగ్‌లను శుక్రవారం (6 తేది) ఉదయం ఢిల్లీ తీహార్ జైలులో ఉరితీశారు. పట్టపగలు, అందరి కళ్ళఎదుటా ప్రధాని అంతటి వ్యక్తిని చంపిన నేరస్తులను శిక్షించడానికి నాలుగున్నరేళ్ళు పట్టింది మనకు. మన న్యాయవ్యవస్థ పనితీరును సమీక్షించుకోవాల్సిన అవసరాన్ని ఈ ఆలస్యం గుర్తుచేయడం లేదా?

* * *

మొన్నటి వరకు మాకుతెలియనివార్త.

—తరువాయి 7వ పేజీలో

భస్మీపటలమే

(మొదటిపేజీ తరువాయి)

ప్రజల రాష్ట్రభద్రతకంటే తమపదవులే ప్రీతి అయిపోయాయి.కళింగ యుద్ధంలో రక్తపాతం చూసి, అశోకుడంతటివాడికే మనసుకరిగిందికానీ, అంతకంటే దారుణమైన దృశ్యాలుచూసిన మన నాయకుల హృదయాలుబండరాళ్ళేమో కరగలేదు.ఇది తెలుగు ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం!

4 తేది హోంమంత్రి శ్రీ కోడెల శివ ప్రసాద్ రాజీనామాచేశారు. జరిగిన దీర్ఘాలకు ఆయన నైతికబాధ్యత స్వీకరించారు; 5వతేది డిజిపి శ్రీ బి. రామమోహనరావు తన పదవి పరిత్యజించడానికి సిద్ధపడ్డారు. వీరిద్దరూ 26వతేది సాయంత్రమే ఆపని చేసివుండే వీంతో బాగుండేది. మాగుంట సుబ్రమణ్యరెడ్డిని కాంగ్రెస్‌ను, హరిరామజోగయ్య దేశాన్ని వదిలేవారు. రామన్న ఒకటిరెండురోజుల్లో ఇటు, అటుకూడా ఎన్నో మార్పులు రావచ్చు.

అయితే ఒకమంత్రి రాజీనామాలో, ఒక అధికారి తప్పుకోవడంతో ఈ విషమ సమస్య పరిష్కారంకాదు. ఇప్పుడు కావలసింది ఉభయపక్షాలకూ విశ్వాసంకల్గించే ప్రభుత్వం. రంగా హంతకుడుగా భావింపబడుతున్న దేవినేని రాజశేఖర్, ముఖ్యమంత్రి లొంగిపోవచ్చని ప్రకటించిన కొన్ని గంటల వ్యవధిలోనే హైదరాబాదు పోలీసు కమీషనర్ ఎదుట హాజరైనారు. అసలే అంతంతమాత్రమైన ఎన్టీఆర్ ప్రతిష్ఠ ఈ నాటకీయ లొంగుబాటుతో మరీ అధ్వాన్నమైపోయింది,రంగా హత్య ముఖ్యమంత్రికి తెలిసే జరిగిందని ప్రజలు బాహాటంగా చర్చించుకుంటున్నారు.

ఇంకొకపక్క దహనకాండ నివారణకో విఫలమైన ఎన్టీఆర్ ప్రత్యుర్థులు బాధితులైన కమ్మవారే తలదించుకుంటున్నారు. "కమ్మకులంలో పుట్టడమే మేము చేసిన పాపమా" అని వారు ఎన్టీఆర్‌ను నిలదీసి అడుగుతున్నారు. ఈ పరిస్థితులలో ఆయన జరిపే విచారణలు, చేపట్టే చర్యలు, చెప్పేమాటలు ఎవరి విశ్వాసాన్ని పొందలేకున్నాయి.

ఆయన హైకోర్టు జడ్జితో దర్యాప్తు జరిపిస్తానంటారు; కాంగ్రెసువారు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగాని, సిబిఐ గాని కావాలంటున్నారు. ఎన్టీఆర్ ఇదివరకు జరిపించిన న్యాయవిచారణలు పరంగాం చూసినవారికి ఆయన నియమించే వ్యక్తిపై నమ్మకం కుదరడంలేదు. విచారణకు ఆటివ్యక్తుండా ఆయనే సుప్రీంకోర్టు జడ్జిని నియమించవచ్చు. కాని ఎన్టీఆర్ ఆ పేరు చెప్తేనే భయపడి పోతున్నారు. ఏ దోషంలేకుంటే, సుప్రీంకోర్టు విచారణకు ఎందుకింత భయమన్న ప్రశ్న ప్రజలలో పలు అనుమానాలకు ఆస్కారం కల్పిస్తున్నది.

సి బి ఐ విచారణకు నిరాకరిస్తే 60 మంది ఎమ్మెల్యేలూ రాజీనామాచేస్తారని పిసిసి అధ్యక్షుడు శ్రీ ఎన్. జనార్దనరెడ్డి, శాసనసభ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు నాగారెడ్డిగారలు హెచ్చరించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేల రాజీనామాతో సమస్య ఏదీ పరిష్కారంకాదు; శాంతిస్థాపనా జరగదు; పైపెచ్చుఅదిరాజకీయసంక్షోభాన్ని మరింత ఎగదోస్తుంది!

రషీద్ హత్యానేరంలో కర్ణాటక మంత్రి ఆర్. ఎల్. జాలప్ప అరెస్టు; సయ్యద్ మోదీ హత్యకేసులో జనతాదళ్ నాయకుడు సంజయ్‌సింగ్ అరెస్టు కాంగ్రెసేతర ప్రభుత్వాలలో సి బి ఐ పేరుచెప్తేనే గుండె దడ పుట్టిస్తున్నాయి. కాని హత్యలో, హత్యానంతరఅల్లర్లలో ఇటు అటు ఉన్నత స్థానాలలోని వారి పేర్లు వినిపిస్తున్నప్పుడు రాష్ట్రాంచితంది సాధారణ పోలీసులకు ఏమీ తేల్చలేదన్నది వాస్తవం. ఇటువంటి క్లిష్టసమస్యలు, రాజకీయవాదుల పాత్ర వున్న సంఘటనలలో సి బి ఐ మాత్రమే సమర్థవంతంగా పనిచేయగల్గుతుంది. వారికి విస్తృతాధికారాలువుంటాయి. అయితే ఎన్టీఆర్‌కు సి బి ఐ పేరుచెప్తేనే వణుకు జ్వరం వస్తున్నది!

ఆయన ప్రకటించిన 4 స్పెషల్ కోర్టులూ ప్రజలలో విశ్వాసం పెంచడానికి బదులు, అనుమానాలను హెచ్చిస్తున్నాయి. తెలుగుదేశం ఆదేశంతో పోలీసులు విచక్షణా రహితంగా కాంగ్రెస్‌వారు లందరిపై కేసులు పెడుతున్నారన్న విమర్శ వస్తున్నది. ఇప్పటికే పీడిసంఖ్య రెండు వేలకు దాటిపోయింది. కోస్తాజిల్లాలలో ఈ కేసులలో పేరులేని కాంగ్రెస్‌వాడు లేడనడం అతిశయోక్తికాదు. రాజకీయ ప్రయోజనాలకొరకు పెట్టే ఈ కేసుల విచారణను స్పెషల్‌కోర్టులెట్లా విచారిస్తాయన్నది ఇంకా పెద్ద సందేహం!

మొత్తంమీద ఈ దుర్ఘటనలపై అన్ని రాజకీయపార్టీలు, నాయకులు విజ్ఞతతో, చిత్తశుద్ధితో వ్యవహరించకుంటే; తెల్పగాక్షే శోరణలు మానకుంటే రాష్ట్రం భస్మీపటలమైపోతుంది.

కొత్త సంవత్సరంలో పాత సంగతులు

[illegible]

పినాకినీ తీరం

(2 వ పేజీ తరువాయి)

[illegible]

(6వ పేజీ తరువాయి)

[illegible]

నెల్లూరు బజారు

మొలగొలుకు	పట్ట	2700.00
బి. ఆర్. 20		2400.00
సుబ్బులు		2400.00
మొలగొలుకు బియ్యం (70కి)		860.00
బంగారు సవర (8 గ్రా.)		2380.00
వెండి 10 గ్రా.		65.00

ఉత్తరక్రియలు



మా తల్లి
సోంపల్లి వెంకటసుబ్బమ్మగారు
28-12-88 తేది బుధవారం స్వర్గస్థులైరి.
9-1-89 తేది సోమవారం, పెద్దకర్మ.
[illegible]

[illegible]

In the court of the I Addl. District Munsif Nellore
I A 1/88 S C. 68/87
Between :
అడుసుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వర్రెడ్డి-పిటిషనరు/ వాది
Vs.
1) లాక్కారు శేషమ్మ
2) లాక్కారు మాధవయ్య (died)
-Respondent/Debts.
వెంకట నరసమ్మ Proposed party Defentdents

To, వెంకట నరసమ్మ W/o. రామయ్య కాకవర్లి గ్రామం కాకవర్లి నెల్లూరు లోని వారు, ప్రతివాదులపై ప్రోనోటు మొత్తము రాబట్టుకొనుటకు పై దావావేసి యున్నందున, మీరు ప్రతివాదిగా L.R.గా చేయుట నిమిత్తము దరఖాస్తు వాది పై అర్జీని దాఖలు చేసి యున్నారు. నోటీసు దినము 27.1.89 తేది 10.30 గంటకు హాజరు కావలెను. యున్నది. కావున కోర్టుకు హాజరై అక్షేపణ ఉన్న యెడల తెలియ జేయవలెను లేకున్న పరోక్షమున తీర్మానించ బడును.

-అడ్డాకి సూర్యనారాయణయ్య
వాది అడ్వొకేటు

ముద్దాంపాడు గ్రామపంచాయితీ

టెండరు నోటీసు

నెల్లూరు జిల్లా ముద్దాంపాడు పంచాయితీ 88-89 సంవత్సరమునకు వీధిదీపములకు కావలసిన ఫ్యూబు 60 వరకు 40w. 4' ట్యూబ్ లైట్ సెట్లు, వైరు, క్లాంపులు, సైపులు మొదలగునవి సప్లయి చేయుటకు అధరైజ్డ్ డీలర్లు నుండి టెండర్లు 16.1.89 తేది మధ్యాహ్నం 3గం వరకు కోరబడుచున్నవి. ఆ దస్తు ఆ దే రో జు మ 3.30గంటకు హాజరైన టెండరు దార్ల సమక్షమున తెరువబడును. ఇతర వివరములు పంచాయితీ ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

ధరావత్తు రూ. 200/-
-పాముంజి రాఘవయ్య
సర్పంచ్

జమీన్ రైతు చందా

సంవత్సరం చందా రూ. 50-00-
ఆరునెలలకు ,, 26-00
విడిప్రతి ఒక్క రూపాయి



ఇండ్ల స్థలం అమ్మబడును

నెల్లూరు జానకిరామ్ నగర్ ఎ. సి. స్టేడియం దగ్గర, మూడవ వీధిలో స్థలం అమ్మబడును.

వివరాలకు :
పి. వి. నరసింహారావు
16/1611, రామమూర్తినగర్
నెల్లూరు-8

Principal District Munsif Court, Nellore
E. P. No. 21/86
O. S 530/84
Chinaturu Kannaiah
-D. Hr.
Vs.
Vangapati Ravanaiah
-J. Dr.

పై కె. పి. లో యీ క్రింద షెడ్యూలు దాఖలా స్థిరాస్థి ఉత్తర్వు ప్రకారం పై కోర్టువారి ఎదుట 30-1-89 తేదిన ఉదయం 10-30గంటలకు వేలము వేయబడును. కావలసినవారు పాల్గొనవచ్చును.

షెడ్యూలు

నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా నెల్లూరు సబ్ రిజిష్ట్రారులో చేరిన నెల్లూరు టౌన్ నవాబుపేటలోని నవాబు రోడ్డుకు ఉత్తర భాగాలోని వార్డునం. 1, CAS No 150/4 అప్రూవుడు ప్లాను దాఖలా ప్లాటునెం. 20లో 51అంకణములు 68 చ. అంగుళములో విక్రయ ఆస్తికి హద్దులు: తూర్పు ప్రతివాది తమ్ముడు, మెహిదీ హరనాథ్ భాగం స్థలం. దక్షిణము కారిమెర్ల రమణయ్య స్థలం, పశ్చిమమున రోడ్డు, ఉత్తరమున గుడివాల సంపూర్ణమ్మ గారి స్థలమునకు యీ విక్రయ స్థలమునకు వదిలిన మూడు 2 అంకణముల స్థలం పోను విక్రయించవలసిన 11 అంకణములు, 78,878 చ. మీ. పూరిపసారా యున్న యీ పసారా మునిసిపల్ నం. 1/409/7 న్న యీ ఇంటికి అమర్చిన పరికరములతో సహా మొత్తము క్రయం రూ. 6000/- అస్సెస్‌మెంటు నం. 701/78.

అమీన విలువ రూ. 15000/-
వాది విలువ రూ. 6000/-
R. V. Rama Murthy,
Adocate for D. Hr.

గూడూరు సబ్‌కోర్టులో
E. P. 23 of 86
N. ... S. 34 of 79
హిందూస్తాన్ మైకాసప్లయిస్
Rep. by its TWo Partners
1. కొండూరు వెంకటరెడ్డి
2. ఎ. ఇందిరమ్మ -డి హో.
Vs.
2. మాగుంట కోదండరామిరెడ్డి
-2వ జె.డి.ఆర్.

వేలం ప్రకటన

నెల్లూరుజిల్లా, గూడూరు సబ్‌కోర్టులో పై కేసు విషయమై క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని 17-1-89 తేది ఉదయం 10 గంటలకు పై కోర్టులో బహిరంగముగా వేలం వేయబడును.

షెడ్యూలు

నెల్లూరు జిల్లా సైదాపురం మండలం, ఊటుకూరు గ్రామంలోగల రాజ్ మైకామైన్ పాక్షికపైన ఉండే 2/3 వంతు కి గల 7/88 భాగము పై కోర్టులో బహిరంగముగా వేలంవేయబడును.
D.H.R. value Rs 1 00,000
సి.వి. సుబ్బారెడ్డి
Advocate for the D H R

శివారెడ్డి పద్యాలు

రాష్ట్రపతి పాలన

పద్దెనాలు రాష్ట్రపతిపాలన అక్కడక్కడ
వచ్చింది వాజలా పైకి
పైన యూనియనుకి పెద్దంటుకొనునాడు
బొక్కడుతేదు, అదొకరకమైనదది!

పెద్ద్యంకై గొప్పకై
ఉప్పుదొంగతనము, ప్రతిచితులునేడు నే
డిప్పుల్లు రాజకీయము
ఇప్పుడు రాసిన! నేను ఎందరివాళ్లో!

నూర్య ఖయమ్

నాటుపూరమునకై గ్రీకులలోన్యా
పంచలాది యూరికొండరుండి
పోస్టులప్పు, నీకు పురపోర రద్దోయ
నమ్ముదాలు స్వీటు నాకుమేలు!

కాంగ్రెసు జయభేరి

మాదు ప్రాంగుతుంది మద్రాసురాష్ట్రంలో
పిండుదెవికి కాంగి విజయరిరి,
అనిపడుతుండని స్వతిరేచిపక్షాలు
రోదనుడుకొని నూకొనూకు!

ఎత్తుతావు ధ్వజము

ఎత్తుతావుధ్వజము యేకపాలేస్తావు
ఏమిరవృతేస్తే ఎన్టియారు
పోదలట్టుకొనావు పైసినిప్పుడుగార్పి
ఏమిరవృతేస్తే ఎన్టియారు

దిమ్మదిప్పునావు దీపనారకు గర్త
గోతులిప్పునావు కొల్లకొల్ల
కొట్లకొట్ల. వోట్లకోసంగ, యిపదప్పు
పొత్తు ఇవకొరకము పుత్తునందు!

రెప్పగొట్లలాదు చిప్పముట్టిస్తాను
రాటుమాటు గోదరాటుదేరి
ప్రజల గొంటికెపై పైసినిప్పుడుపైకి
యొక్కబోలలాదు నక్క అన్న!

పిరలట్టిరోదు పగలాదుకాలోదు,
పట్టినోదుగోడుగు ప్రజదుగాదు,
అన్నిటెలుసు దమకు, అయినవదకండి
మస్కొరలునునుంట మంత్రివర్య!

కస్తూరిదేవి విద్యాలయం

పిలిచిపిలిచి కవికి పిచ్చెత్తిపోయ్యిండి
ఎందుకొరకు పోను ఏమిజెయను
బొరవనెలోపుంతె పోరవట్ట అగరాట్లు
అన్నియున్ని గావు అపురవము!

వరుణదేవా

వరుణదేవస్వామి! వరి పెన్నుటీస్తుంది
విసుకుబడితె యింక రెల్లపంట
వృద్ధకవికి నాకుపుండిరే నోకా స
తిప్పలొచ్చె కవికి, మప్పనందు!

శ్రీధర్ రెడ్డి

(4వ పేజీ కొరవ)

ప్రాంట్ ఎక్స్‌పోర్ట్" (ఇ పి ఎ బి ఎక్స్) వరిజ్ఞానాన్ని రూపొందించి ప్రైవేటు పారిశ్రామికవేత్తలను అహ్వానించింది. ఆ ప్రకటన వెలువడగానే శ్రీధర్‌రెడ్డి ఉద్యోగానికి రాజీనామా గోకిపారేసి రామా ఒక దరఖాస్తు చేశారు. అప్పటిల్లా అప్లికేషన్లు పెట్టిన 48 మందిలో అతనొకరు; ఇప్పటివరకు నిల్చిన్న 7 మందిలో ప్రథములు. టాటా, కార్బొరండం, గ్రిన్స్ వంటి బడా పారిశ్రామికులు ఎందరు, ఎన్ టి రామారావు అల్లుడు నరేంద్రరాజు వంటి రాజకీయ ముఖ్యుల మధ్య తన ప్రతిభతో, వ్యాపారదక్షతతో, మనుగడ సాగించడమే కాదు-వారితో సమఉజ్జీగా నిలవగల్గారు కూడా! శ్రీధర్‌రెడ్డి అర్హతలను దృష్టి చూస్తే ఇది సాధారణ విజయమేమీకాదు.

ఈ ఇపిఎబిఎక్స్ పరికరాలను టాటా వంటి ఇతరసంస్థలు 5600 రూపాయలకు తయారుచేస్తుంటే, శ్రీధర్ తన వైపుణ్యంతో రు 2800 లకే ఉత్పత్తి చేయగల్గుతున్నారు. అందువల్లే ఈఅర్హలకు పెనీ ఆ కాలి పారిశ్రామికసంస్థ పోటీని తట్టుకో గల్గుతున్నది. ఈ సంస్థ పరికరాలం నాణ్యం, ధరలోతేడాలుఇప్పుడు అనేకస్థ అంతర్జాతీయమార్కెట్‌కు తీసుకువెళ్ళాయి. రష్యా, జోర్డాన్, సౌదీ అరేబియా వంటి దేశాలు 60 లక్షల రూపాయల విలువగల్గిన పరికరాలు దిగుమతి చేసుకుంటున్నాయి. 1987లో 60 లక్షలున్న మొత్తం ఉత్పత్తి ఈ ఏడాదికి 12 కోట్లకు పెరిగిపోయింది. శ్రీధర్‌రెడ్డి పై పుణ్యానికి ఇంతకంటే నిదర్శనం అవసరంలేదుగదా!

ఇప్పుడా సంస్థ 'లోకల్ యేరియా నెట్ వర్క్' అనే సరికొత్త పరికరాన్ని తన స్వంత పరిజ్ఞానం', పరిశోధనతో రూపొందించింది. పెద్దపెద్ద వ్యాపార సంస్థలలో అనేక విభాగాల మధ్య సమాచార అవసరాలకోసం వివిధ కంప్యూటర్ల ఏర్పాటు చేసుకోవలసిన అగత్యాన్ని ఇది తప్పిస్తుంది. ఒకే ఒక కెన్సోలుతో పలు విభాగాలవారు సమాచారాన్ని తెప్పించు కోవడం, నిల్వచేయడం, మార్పిడి చేసుకోవడం ఈ పరికరంతో వీలౌతుంది. పైగా ఒకేఒక కేబుల్‌తో పలు ఇతర కంప్యూటర్లను నిర్వహించేందుకు వీలౌతుంది.

ఇదికాక ట్యాంకులు, పారిశ్రామిక సంస్థల అవసరాలకు తగిన ఒక ఎలక్ట్రానిక్ రక్షణ పరికరాన్ని కూడా రూపొందించారు. కీలకమైన ప్రదేశాలలో ప్రమాదకర పరిస్థితి ఏర్పడితే ఈ పరికరం ఒకేసారి ఆటోమాటిక్‌గా 8 టెలిఫోను నంబర్లకు రింగ్‌చేసి, హెచ్చరికలు జారీ చేస్తుంది.

1987 ఆగస్టులో ఉత్పత్తి ప్రారంభించిన ఈ చిత్రపరిశ్రమకు ఇప్పుడు పూనా, భోపాల్, ఢిల్లీ, ఛండీఘర్, పాట్నా, కలకత్తా, గౌహతి, త్రివేండ్రం, భువనేశ్వర్ వంటి ముఖ్యనగరాలన్నింటిలో శాఖలు ఏర్పడ్డాయి. ఇప్పుడున్న స్థాయిలోనే విస్తరణ మరి కొంత మూడేళ్ళు కొనసాగితే, శ్రీధర్‌రెడ్డి దేశంలోని బడా పారిశ్రామికులలో ఒకరుగా గుర్తింపు పొందినా ఆశ్చర్యం వుండదు. ★

దానిమ్మ

(4వ పేజీ కొరవ)

140 గ్రాములుండి పండు తూగుతుంది. ఒక్కొక్క మొక్కనుండి 15 కిలోల దిగుబడి సునాయాసంగా పొందవచ్చు. దీనిలో వుండే ఒక తెగుళం ఏమిటంటే పండ్లు పగుల్తాయి. అందువల్ల ఒక్కొసారి మార్కెట్‌లో మంచి ధరను పొందలేము.

జ్యోతి

ఈ రకం పండు సరాసరిన 220 గ్రాములు బరువుంటుంది. గింజపైకండ లేత గులాబిరంగులో ఎర్రటి మచ్చలు కల్గివుంటుంది. దీని విత్తనంకూడ గట్టిగా కాకుండా మెత్తగా వుంటుంది.

ఇవేకాక విత్తనాలు మెత్తగా వుండి. విత్తనం లేని రకాలుగా ప్రసిద్ధిగాంచిన "కాబూల్ సీడ్ లెస్" జి. కె. వి. కె.1 అనే రకాలు కూడా వివిధ ప్రాంతాల్లో సాగుకై విడుదలచేయబడి వున్నాయి.

వ్యాప్తి

దానిమ్మను కొమ్మల కత్తిరింపుల ద్వారా గాలి అంట్లు లేదా అంటు కట్టడంద్వారా వ్యాప్తి చేయవచ్చు. సులభంగా వ్యాప్తి చేసేందుకు 15.20 సెం.మీ పొడవుగల కొమ్మలను రెండు సంవత్సరాల వయసు గల మొక్కలనుండి కత్తిరించి 'సెరడిక్స్ బి' అనే హార్మోనును త్వరగా వేళ్ళు వచ్చేందుకుగాను వాడి నాటాలి, రెండు నెలలలో ఈ కొమ్మలు వేళ్ళు తొడిగి పొలంలో నాటేందుకు అనువుగా వుంటాయి.

దానిమ్మను విత్తనాలద్వారా వ్యాప్తి చెయ్యడం సులభమైనా తల్లి చెట్టు గుణగణాలను పోలివుండేందుకు అంటుమొక్కలను ప్రత్యేకంగా విధిగా వాడాలి. అంతే గాక విత్తనం మెత్తగా వుండే రకాలను వ్యాప్తిచేయాలంటే అంటుమొక్కలను వాడితీరవలసిందే.

మొక్కలను నాటుట

మొక్కలను నాటుటకు 60 ఘ. సెం. మీ ల గుంటలను 4 మీటర్ల దూరంలో త్రవ్వించి ప్రతి గుంటలోను 25 కిలోగ్రాముల బాగుగా చీకిన పశువులఎరువు, 100 గ్రాముల బి. హెచ్. సి. ఒకటి పి పొడి వర్షాకాలంలో మొక్కలను నాటాలి. మంచిదిగుబడి సాధించేందుకు వరుసల మధ్య 4 మీటర్లు; వరుసలలో మొక్కల మధ్య 3 మీటర్లదూరం వుండుట మంచిది.

ఎరువులు

ప్రతిమొక్కకు సంవత్సరానికి 600 నుండి 725 గ్రాముల నత్రజని; 250 గ్రాముల భాస్వరం; 250 గ్రాముల పొటాష్‌నిచ్చే ఎరువులను వర్షాకాలంలో పాదులలోవేసి, బాగా మట్టిలో కలియ బెట్టుటద్వారా అధిక దిగుబడిని సాధించవచ్చు.

కత్తిరింపులు

దానిమ్మనుంచి అధిక దిగుబడిసాధించాలంటే ఈ మొక్కలను ఒక పద్ధతి ప్రకారం కత్తిరించాలి.

నేలపట్టు నుండి ప్రతిమొక్కనుండి నాలుగు ప్రధాన కొమ్మలను మాత్రమే ఎదగనివ్వాలి. అంతకుమించి వచ్చే కొమ్మలను గమనిస్తూ ఎప్పటికప్పుడు కత్తిరిస్తూ వుండాలి. ఈ నాల్గు ప్రధాన కొమ్మలను 70 సెం. మీ. ల ఎత్తువరకు పెరగనిచ్చి ఆ ప్పుడు వాటిలను కత్తిరించవలెను. ఎన్నుకకొమ్మలు కత్తిరించిన ప్రదేశం నుండి పుడతాయి. మొదటి రెండుమూడు సంవత్సరాలు అవసరంలేని, నేలపైపు ఎదుగుతున్న కొమ్మలను, గతి లేక గా ఎదిగే కొమ్మలను కత్తిరించి వేస్తూ మొక్కకు సరియైన ఆకారం వచ్చేట్లు చూడాలి.

రువిధంగా దానిమ్మ చెట్టుకు సరియైన ఆకృతి కల్పించిన తర్వాత కొమ్మలను ఎక్కువగా కత్తిరించవలసిన పనిలేదు. ఎందుకంటే దానిమ్మకాయలు ఒక సంవత్సరం వయసుండే చిన్నకొమ్మలకు పూత కాయి. అందువలన అప్పుడప్పుడు చెట్టు మీద అతివేగంగా, రావు గా పెరిగే ఊరకొమ్మలను (Water Sprouts) గమనించి కత్తిరించాలి.

పంట దిగుబడి

దానిమ్మ సంవత్సరానికి రెండుసార్లు జూన్ - జూలైలోను, ఫిబ్రవరి - మార్చి మాసాల్లోను పూతకుస్తుంది. పై రెండు పూతకాలాల్లో కాయదిగుబడి, మార్కెట్ అవసరాన్నిబట్టి ఏదో ఒకదానిని ఎంచి పంటను తీసుకొనవచ్చును.

హెక్టారుకు దానిమ్మసాగుకు 12 వేల రూపాయల వరకు ఖర్చు అవుతుంది. దానిమ్మకాయల నాణ్యతనుబట్టి, రకాన్నిబట్టి, మార్కెట్ ధరలనుబట్టి సరాసరిన హెక్టారుకు 80 నుండి 85 వేల రూపాయల వరకు ఆదాయం పొందవచ్చు. ★



"ప్రజా ప్రతినిధి"లో కృష్ణ

విజయవాడ కల్లోలంతో చిత్రపరిశ్రమలో సంక్షోభం!

కాంగ్రెస్ శాసనసభ్యుడు వంగవీటి మోహనరంగా హత్యానంతరం రాష్ట్రంలో చెలరేగిన కల్లోలం ప్రభావం తెలుగు సినిమా రంగంమీద ఎంతైనా వుంది. ముఖ్యంగా నిర్మాతలలో తెలుగుదేశం పట్ల [illegible] పరిస్థితి అయోమయంగా ఉంది. [illegible] కొమ్ముకాస్తున్న [illegible] ధ్వంసం చేశారు. కొన్ని హోటళ్ళ యజమానులైన తెలుగుదేశం పట్ల [illegible] కార్యాలయాలపై దాడి జరిగింది. ఇలాంటి ఉద్రిక్తమైన పరిస్థితిలో కొనుగోలుదారులనుంచి నిర్మాతలకు సకాలంలో సైతం అందక సంక్రాంతి నాడు విడుదలచేయడానికి నిర్ణయించబడ్డ కొన్ని చిత్రాలు వాయిదా పడ్డాయి. ముఖ్యంగా విజయవాడలో కొన్ని థియేటర్లు నిరసన దారులకు గురి అయ్యాయి. వీటిలో చాలా వరకు భీమా చేయబడి ఉంటాయి గనుక భరవాలేదుగాని, ధ్వంసమైన చిన్నచిన్న థియేటర్లగలవారు కోలుకోవడానికి చాలా కాలం పడుతుంది. ఈ పండుగలకు సామాన్య ప్రజానీకం వద్ద అంతగా డబ్బు ఆడదు. అందుకే, సంక్రాంతి పండుగ సందర్భంలో ఎక్కువ కలెక్షన్లు థియేటర్లవద్ద కన్పిస్తాయన్న నమ్మకం లేదు. ఇలా కొన్ని చిత్రాల విడుదల వాయిదా పడడంతో తర్వాత విడుదల కావలసిన మరికొన్ని చిత్రాలుకూడా వెనక్కి వెళ్ళవలసివస్తోంది. దీంతో తెలుగు చలనచిత్రరంగంలో ఆర్థిక సంక్షోభం తప్పదు. ★

విడుదలకు రెడీ అయిన చిత్రాలన్నీ వెనక్కుపోతున్నాయి

సుమన్‌కు స్వేచ్ఛ- చిన్నహీరోలకు గుండెదడ!

మద్రాసు సినిమా వార్తలు

సుమన్ గండం పూర్తిగా గట్టెక్కింది. 1985 మే 19 న [illegible] గూండా చట్టం కింద అరెస్టుచేసింది. డ్రగ్స్ అమ్మకం, రేప్, హత్యాయత్నం కేసులు మోపబడ్డాయి. నాలుగున్నర నెలలపాటు కారాగారశిక్ష అనుభవించాక కండిషనల్ బెయిల్‌మీద విడుదలై, చెంగల్పట్టులో వుంటూ, ప్రభుత్వం విధించిన ఆంక్షల మేరకు ఏ. వి. ఎం. స్టూడియోలో తయారయ్యే చిత్రాలలో మాత్రమే నటిస్తూ వచ్చారు. సుప్రీంకోర్టులో అప్పీలు చేసుకున్నారు. ఇంతలో సుమన్‌పై కేసులు పెట్టిన ముగ్గురు యువతులు ఆ కేసును ఉపసంహరించుకున్నారు. 1988 ఆగస్టులో ఆ కేసులు కొట్టివేయబడ్డాయి. కాని లాయర్లు, పోలీసులు, గృహశాఖ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాక సుమన్‌పై ఆంక్షలన్నీ రద్దుచేస్తూ, తమిళనాడు గవర్నర్ ఆదేశాలు పంపాడు. మూడు సంవత్సరాల ఎనిమిదినెలలకాలం ఎంతో మానసిక క్షోభ అనుభవించిన సుమన్ డిసెంబర్ 21 [illegible] నగరంలోని తన గృహానికి తిరిగివచ్చారు. మద్రాసు [illegible] కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ అయిన [illegible] [illegible] ఆమె [illegible] స్వాగతం చెప్పింది. ఆనంద బాష్పాలతో సుమన్ "నా 28 ఏళ్ళ వయసులో 60 ఏళ్ళ జీవితాన్ని అనుభవించాను. ఇక జరిగిపోయినదానిని గురించి విచారించి ప్రయోజనంలేదు. ఇప్పుడు కొత్త జీవితంలోకి అడుగుపెట్టాను. ఇక నేను నిరాటంకంగా మనదేశంలోనేకాదు; ప్రపంచంలోని ఏ ప్రాంతానికైనా స్వేచ్ఛగా వెళ్ళొచ్చు. జనవరి మొదటివారంలో ఆంధ్రరాష్ట్రంలో పర్యటించి నా అభిమానులందర్నీ కలుస్తాను. నేను [illegible] నటించే 'కొండవీటి [illegible]' చిత్రం త్వరలో ప్రారంభమవుతుంది" అని చెప్పారు.

స్వేచ్ఛా జీవితంలోకి అడుగిడిన సుమన్‌కు [illegible] శుభాకాంక్షలు.

సుమన్ విజృంభణతో మిగతా హీరోల దిగులు

అన్యాయంగా ఇరుక్కున్న కేసుల్లోంచి బయటపడి, ఇప్పుడు సంపూర్ణ స్వేచ్ఛ లభించిన సుమన్ చుట్టూ ఎందరో నిర్మాతలు మూగుతున్నారు. నిర్మాతల [illegible] దృష్టిలో ఉంచుకొని, ఆ పరిధిలోనే తన రేటును ఉంచారు సుమన్. పైగా, తన పక్కన ఫలానా హీరోయిన్ వుండాలి, ఫలానా దర్శకుడే ఉండాలని షరతులు పెట్టరు. అందుకే సుమన్ క్రమంగా [illegible] పోతున్నారు. తమ నిర్మాతలుకూడా

—కవర్ 11వ పేజీలో

…తపాపం

(5వ పేజీ తరువాత)

[illegible] తెలుగుగంగ, [illegible] ప్రభుత్వ [illegible] కిందటి [illegible] ఎనిమిది [illegible]

[illegible] జిల్లా [illegible] ఇంజనీర్లలో [illegible] తెలుగు గంగ నిర్మాణ పనులు [illegible] సి బి ఐ [illegible]

[illegible] ఈ కేసులో ప్రాసిక్యూషన్ పక్షంగా స్పెషల్ పి పి శ్రీ [illegible] వాదించారు.

* * *

ఈ కేసులో శిక్షలు పడిన 88 మంది ఇంజనీర్లు, 88 మంది కాంట్రాక్టర్ల పేర్లివి. [illegible] 1981 నాటివి. [illegible] కొందరు రిటైర్ అయ్యారు. [illegible] దుర్వినియోగం చేసినట్లు రుజువైన కేసుల సంఖ్య.

ఎగ్జిక్యూటివింజనీర్లు

పి. పి. నారాయణరెడ్డి (7), బి. సుందర రామిరెడ్డి (8) ఆర్. నారాయణరెడ్డి (18)] వి. శ్రీరాములురెడ్డి (1) ఎన్. కొండలరావు (6), ఎం వి మునిరెడ్డి (17)

డిప్యూటీ ఇ. ఇ. లు

సి. రెంగారెడ్డి (7), ఆర్. నారాయణ (6), ఎం. శ్రీనివాసులురెడ్డి (నార్త్ డివి జన్) (4). ఎల్. [illegible] (3). [illegible] శ్రీనివాసులురెడ్డి (1). [illegible] (7). [illegible] (11). [illegible] (8). [illegible] శ్రీనివాసులురెడ్డి (సౌత్ డివిజన్) (4).

అసిస్టెంట్ ఇ. ఇ. లు

వి. త్యాగరాజు (8). డి. బాలకృష్ణారెడ్డి (8), [illegible] నరసింహయ్యరెడ్డి (8), ఎల్. బాలకృష్ణయ్య (8), కె. శ్రీనివాసశాస్త్రి (3), పి. సుబ్బారెడ్డి (3), యం. కృష్ణారెడ్డి (2) టి. పి. నరసింహారెడ్డి (3) బి. లక్ష్మీనారాయణ (1) టి. సుబ్బారావు (3), డి. రాధాకృష్ణారెడ్డి (8), కె. వి. రమణయ్య (4). ఎం. లక్ష్మీనాథ్ (1), ఎం వెంకట్రామయ్య (3) వి బాలకృష్ణారెడ్డి (1) టి పి నరసింహం (3) కె రామచంద్రారెడ్డి (1). సి హెచ్ బాలకృష్ణయ్య (8)

కాంట్రాక్టర్లు

గండిపాళెం ప్రాజెక్టు :

టి. వెంకయ్య, సి హెచ్. రమణయ్య, డి. నాగభూషణం ,ఎ. అంకయ్య, బి. రమణయ్య, ఆర్. రామమూర్తి, టి. వెంకురెడ్డి.

నార్త్ డివిజన్ :

టి భాస్కరరెడ్డి, సి హెచ్ శేషారెడ్డి, ఎ రమణారెడ్డి, కె వరదయ్యనాయుడు, రామిరెడ్డి గంగిరెడ్డి, కె. మునయ్య, డి. రాఘవులు, టి. సుబ్బరామయ్య, మద్దు కొండయ్య.

సౌత్ డివిజన్ :

కె జయకృష్ణ, వేమిరెడ్డి వెంకట్రామరెడ్డి, టి రఘురామరెడ్డి, [illegible] శ్రీనివాసులు రెడ్డి, కె పిచ్చయ్య, జి నారాయణ, కె రమణయ్య, ఎం ఆదిశేషారెడ్డి, కోడూరు శ్రీనివాసులురెడ్డి, టొబ్బా సుధాకర్.

ఆ నాటి సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ ఎం. బి. దుగ్గిరెడ్డిపైకూడా నేరం రుజువైంది. కాని, ఆయన ఏప్పుడో చనిపోయారు. రామిరెడ్డి గంగిరెడ్డి అనే కాంట్రాక్టరు కూడా కేసువిచారణ సమయంలో మరణించారు. ★

సింహపురి

(4 వ పేజీ తరువాత)

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ప్రారంభోత్సవం

నెల్లూరు ట్రంక్ రోడ్‌లో వున్న ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ 2 తేదీ ఉదయం ఆర్. ఆర్. వీధి నర్తకి థియేటర్ ఎదురుగా వున్న నూతన భవనంలోకి మార్చబడింది. డి. ఆర్. డి. ఎ. ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీ రణదీప్ సుడాన్ ప్రారంభోత్సవం జరిపారు. బ్యాంక్ మేనేజరు శ్రీ ఎ. కె. ప్రసాద్ తదితరులు ప్రసంగించారు.

సర్టిఫికేట్లు ఇస్తున్నారు

1988 ఫిబ్రవరిలో జరిగిన ప్రొఫెషనల్ అడ్వాన్స్‌మెంట్ టెస్టుకు సంబంధించి ఆర్ట్-క్రాఫ్ట్ టీచర్ల పాస్ సర్టిఫికేట్లు దర్గామిట్టలోని సైంట్ జోసెఫ్ ఇంగ్లీషుమీడియం హైస్కూల్ లో యిస్తున్నారట. పాస్ అయిన టీచర్లు హాల్ టికెట్ చూపించి, అక్కడే సర్టిఫికేట్లు పొందవచ్చు. *

పద్యాలు-గేయాలు

(4వ పేజీ తరువాత)

1989 స్వాగతం!!

1988 చీకటి గుండెల్లో
పొడిచే పొద్దు 1989
క్రొత్త సంవత్సరం
ప్రాగ్దిశాభాగంలో
ప్రభవించిన అరుణారుణ
కిరణాలతో అడుగిడుతున్న
నూతన సంవత్సరానికి
తెలుగుజాతి హృదయాల్లో
వెలుగును నింపాలని
సుఖశాంతులు పండాలని
పలుకుతున్నాం స్వాగతం!!

—వేపకొమ్మ గోపాలరావు

ఘోష!

కన్నీటి బొట్టులో
కదిలే కెరటాల ఘోష!
మూగవోయిన మాటల్లో
ప్రగతి ఉదయాల భాష!
శవాల అద్దాల్లో
ఆకలి సుందరీమణుల పిలుపులు!
దుఃఖపు కౌగిలింతల్లో
ప్రజాశక్తి ఫలితాల మెరుపులు!
వేసిన అడుగులో వేదన!
తీసిన అడుగులో రోదన!
ఈ అనంతకోటి నక్షత్రలోకంలో
ఆనందోదయం కల్గేదెప్పుడు?
నీకంటె నీ స్వార్థం
ముందు వడిగె త్తినప్పుడు!

—కె. వి. నాగేశ్వరరావు.

శుభాకాంక్షలతో..

అతివృష్టి, అనావృష్టి
మధ్యన అప్పులవృష్టి
రావలేని, బ్రతుకలేని
మట్టిమనిషి కర్షకునికి-

ధరలు పెరిగి, పదుంవిరిగి
సమ్మెల నిప్పులుచెరిగి
బంగారపు భవితకొరకు
ఎదురుచూచు కార్మికునికి-

ఓటుకొరకు, సీటుకొరకు
పోటుపడి, పదవిగెల్చి;
ప్రజలమాట మరచిపోవు
అధునాతన నాయకునికి-

ధనవంతుని, ధనహీనుని
మధ్యగోడ కరగదీసి,
సమసమాజ స్థాపనకు
కలంపట్టు కవిగారికి-

అల్లిబిల్లి ముళ్ళతొంకి
రూపుమాపి, బాటవేసి;
నవభారత నిర్మాణపు
నడిబాటలో శ్రామికునికి-

ప్రజలమధ్య, ప్రభుత మధ్య
వారధి; సమసారధులై
ప్రజాస్వామ్య భావనలు
పంచునట్టి పత్రికలకు-

హితులకు, స్నేహితులకు
అభ్యుదయపు వాదులకు
నా [illegible]
[illegible]

-జయంపు కృష్ణ

పెండ్లిండ్లు

(6వ పేజీ తరువాత)

[illegible] హైదరాబాదువాసి, వైద్య ఆరోగ్యశాఖ ప్రాంతీయ డైరెక్టరుగా రిటైరైన డాక్టర్ కె. రాఘవులు-వైద్యకళాశాల ప్రొఫెసర్‌గా పదవీ విరమణ చేసిన డాక్టర్ ఎ. సరస్వతిగారల కుమారుడు శ్రీనివాస్ బి ఇ, ఎం. బి. ఎ. వివాహం గత 22వతేది నెల్లూరు టి.టి.డి.లో జరిగింది.

డాక్టరు - ఇంజనీరు

పొదలకూరు వ్యవసాయ [illegible] డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ కె. శ్రీనివాసులురెడ్డి కుమార్తె డాక్టర్ [illegible] ఎం. బి., బి. ఎస్., అనంతపురం - స్వర్గీయ ఎం బాలస్వామిరెడ్డి కుమారుడు, కంప్యూటర్ మేనేజ్‌మెంట్‌లో అమెరికాలో వున్నత విద్యాభ్యాసం చేసిన ప్రకాష్‌రెడ్డి బి.టెక్., ఓ. సి. ఎం. పరిణయం గత 22 తేది నెల్లూరు శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో జరిగింది.

పుట్టావారి పెండ్లి

నెల్లూరువాసి, నెల్లూరు మునిసిపల్ వుద్యోగి, పిల్లల గరుస్తున్నా [illegible] శ్రీ పుట్టా గోపాలరెడ్డి మూడవ కుమారుడు రాధాకృష్ణారెడ్డి; [illegible] శ్రీ పంగాని వెంకటరమణారెడ్డి కుమార్తె సుప్రజ వివాహం గత 25వతేది [illegible] సంగం థియేటర్‌లో జరిగింది.

గుప్తగారి పుత్రుడు

[illegible] మాజీ మునిసిపల్ కౌన్సిలరు, రైస్‌మిల్లరు శ్రీ కంబెర్ల సుబ్రహ్మణ్యంగుప్త పుత్రుడు సూర్యప్రకాశరావు (బి టెక్.); కావలి-టంగుటూరు రాధాకృష్ణయ్యపుత్రి రూపలక్ష్మివివాహం గత 25 తేది కావలి హ్యాండ్‌లూమ్ క్లాత్‌మర్చంట్స్ అసోసియేషన్ హాలులో జరిగింది. ★

శూన్యమాసము

8 తేది ఆదివారము మొదలు శూన్య మాసము. ముహూర్తములు లేవు.

13 తేది శుక్రవారము భోగిపండుగ; 14 శనివారం సంక్రాంతి. ఉదయంమొదలు పగలు 1.00 గం.లోగా పితృకార్యములు

జనవరి (పుష్యమాస) తిథులు

7 శని అమావాస్య రా. 1-35 గం. వ.
8 ఆది పుష్యశుద్ధ పాడ్యమి రా. 12-18 గం. వ.
9 సోమ విదియ రా. 10-26 గం. వ.
10 మంగళ తదియ రా 8-45 గం. వ.
11 బుధ చతుర్థి రా. 6-35 గం. వ.
12 గురు పంచమి ప. 4-40 గం. వ.
13 శుక్ర షష్ఠి ప 2.00 గం. వ.

-స్వయంపాకుల శ్రీనివాసులు ఎం.ఎ.

సుమన్ కొత్తజీవితానికి స్వాగతంపల్కిన

ఉగ్రనేత్రుడు

"ఉగ్రనేత్రుడు" చిత్రం కథానాయకుడు సుమన్‌కు సంబంధించి రెండు సంతోషకరమైన విశేషాలున్నాయి. ఒకటి సుమన్ స్వంత జీవితానికి సంబంధించింది. ఇది చాలా ముఖ్యమైంది. ఇక రెండవది అతని కళా జీవితానికి సంబంధించింది. దాదాపు మూడున్నర సంవత్సరాల పైన పోలీస్‌కేసుల్లో ఇరుక్కుని సుమన్ డిసెంబరు ఆఖరులో నిర్దోషిగా బైట వచ్చారు. ఈ సంతోష సమయంలో అతను దాదాపు నటించిన "ఉగ్రనేత్రుడు" చిత్రం విడుదలవడం కూడా ఎంతో సంతోషమైన విషయం. నూతన సంవత్సర శుభాకాంక్షలుగా ఈ రెండు సంతోషాలు అతని కొత్త కళా జీవితానికి శుభారంభమనే చెప్పాలి.

ఇక చిత్రానికి వస్తే, ఆదినుంచి అంతం వరకు చిత్రం చిగుత సరళంగా సాగుతుంది. ముఖ్యంగా మొదటిభాగంలో పట్టు, వేగము, చమత్కారము, సరదా అన్నీ గట్టిగా చోటు చేసుకున్నాయి. రెండవ భాగంలో పీటి ప్రభావం కాస్త తగ్గినట్లు వచ్చింది. కాని చివరన పతాక సన్నివేశం అంటే హీరో, విలన్ ఒక్కు విధముగాని ఫైటింగు వెయ్యటం, మంచి జోరుగా పుంటుంది.

కథావరంగాచూస్తే ఈచిత్రం అందరి మెప్పు పొందిన. ఓంకార్ వ్రాసిన కథ నామ మాత్రంగావున్నది. మామూలు తెలుగు చిత్రంలాగా ఇదీ ఒక ఫైటింగు 'ప్రేమ' శృంగారచిత్రం. ఇద్దరు హీరోలు, ఇద్దరు హీరోయిన్లువున్న ఈ చిత్రం హీరో కి ఒక్క పాటైనా లేదు ఒకటి వుండదు! విలన్లతోనూ వారి ముఠాలతో ఫైటింగ్‌వెయ్యటంతోనూ ఇద్దరు హీరోయిన్లతో ఒకటి మార్చి ఒకరితో చిందులవెయ్యటంతోను హీరో కాలపరిమితి సరిపోయింది. చిత్రమునకు బి. యల్. వి. ప్రసాద్ సైట్లను, ద్వారా దృశ్యాలను ఆకర్షణీయంగా చూపించారు. అంతేకాకుండా కథా పరంగా ఉన్న ఆంతలో తక్కువ సన్నివేశాలను చొప్పించారు. ఈ తక్కువ సన్నివేశాలు చిత్రానికి [illegible] కలిగించాయి. ఓంకార్ వ్రాసిన కథకంటె అనిపించలు కొత్తపుంతలు తొక్కాయి. చిత్రం చిటుక్కు విడిది మాటలుకూడా చాలావరకు తోడ్పడ్డాయి.

రాజకీయ నాయకులతోనే మందగాలు, అవినీతిపరులైన పోలీసు అధికారులు కొందరు వారికి మద్దతునివ్వడం, నిజాయితీ గల పోలీస్ అధికారులు వారి దుశ్చర్యలను ఎదిరించటంలాంటి అంశాలు తరచూ చిత్రాల్లో చోటుచేసుకుంటున్నాయి. ఇందులోనూ ఈ విషయాన్నైనే కథనడుస్తుంది. అందువల్ల దీన్ని పాత అరకాండ్రిందే జమేసుకోవచ్చు.

యం. యల్. ఏ. అంకినీడు (సత్య నారాయణ) తనకత్తికి అడ్డురేవట్లు, పట్టా

చిత్ర సమీక్ష
గిద్దలూరు గోపాలరావు

తనచేతుల్లోనే వున్నట్టు బాహాటంగా పార్టీ న్యాయాలు చేస్తున్నట్టు చూపారు. చిత్రంలోదిగా పతాకప్రవాహం ఒక్కొరిని ఒక్కొరకంగా తుదముట్టించుచున్నారా చూపారు. ఇదేని నిరంకుశత్వంలో న్యాయస్థానాలకు, న్యాయమూర్తులకు కూడా రక్షణలేదన్న విషయాన్నీ చిత్రించారు. పెరిగిపోతున్న ఈ రాజకీయపు రంపపు కోతకు అడ్డుకట్టవేసి ప్రస్తుత రాజకీయ వ్యవస్థకు బుద్ధిచెప్పాలన్న ఉద్దేశంతో, ఎన్నడూఇంకని ఎస్. పి. రవితేజ (సుమన్)ను ప్రవేశపెట్టారు. అలాగే యస్. పి. కి కూడా జంకని నిజాయితీపరులైన పోలీస్ ఇన్‌స్పెక్టర్ పాపారావుని (కోట శ్రీనివాసరావు) ఆతరువాత ఆకరేశారు. యం. యల్. ఏ. ఆరాచ

కాన్ని అమిత్రించుడు యస్. పి. పటిగంటి లోకి చూపుతారు. ఇక హీరో, విలను తెన్ని చేసుకుని ఒకరినొకరు తా నా పి ది గా కొట్టుకోవడం ప్రతేయాప్రైస్. యం. యల్. ఏ. ని కొట్టి, వర్గ తనికీయంపోయేందుకు లక్ష్మీ యస్. పి. రవితేజ, వాని, మేనం మీద నిలబడి ఫైట్ చెయ్యటంలో యం. ఎల్. ఏ. (విలన్) కాటువాసి ప్రిందపడి చనిపోతారు. యూనిఫారంలో వున్న యస్. పి. యం. యల్. ఏ. ను హత్యచేశాడన్న ఆరోపణ రాకుండా వుండేందుకు, ఎం. ఎల్. ఏ. [illegible]

హీరో యస్. పి. విలన్ యం. యల్. ఏ మరణముతోపోటి విరామం కొత్తరోజులో వుంది.

ఇంతవరకూ ఫైటింగులు అ ద్భుతం పూర్తయి వి. ఆరోకామ్మనుకుంటే, ఇద్దరు హీరోయిన్లు, రజని, [illegible] చిత్రం ప్రారంభం నుండి వివరిస్తారు. ఇక ఏ దాప లో నూ వారికి ప్రాముఖ్యత లేదు. హాస్యానికి కోట శ్రీనివాసరావును కొంతవరకు ఉపయోగించుకున్నారు.

ఈనాటి ఫైటింగు హీరోస్ అభిమానుల అభిరుచులకుతెల్పేరగిలకుండా "జాగ్రత్తో జాగ్రత్త" అన్నటావనతో చర్యకురు ఈ చిత్రాన్ని అన్ని మసాలాలతో రుచిగా తయారుచేశారు.

సుమన్ కొత్తదైవంగాతో నటించారు. మిగతా నటీనటులంతా సమర్థులుగా నటించారు. ఇందులో వేటూరి పాటలు బాగున్నాయి. రాజ్-కోటి సంగీతంలో నవ్యత వుంది. కబీర్ లాల్ కెమెరా పనితనంలో ప్రత్యేకత కనిపించింది. ★

ఇందులో హీరో కృష్ణ కొడుకు రమేష్ ద్విపాత్రాభినయం చేస్తున్నారు. సీత, గౌతమి నాయికలు. శ్రీలక్ష్మి, కల్పనా రాయి, గిరిబాబు, కోట శ్రీనివాసరావు, వై. విజయ, మహేంద్ర, కె. కె. శర్మ ఇతర పాత్రధారులు. సంగీతం: చక్రవర్తి. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కొర్రపాటి. నిర్మాణ నిర్వహణ: డి. జె. రెడ్డి. నిర్మాత: సముద్రాల ఉమారాణి. స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: పి. సు మ నూ దన రా వు. ఈ చిత్రంలో ఆరు పాటలు వున్నాయి. రమేష్‌కు మంచి పేరుతెచ్చే చిత్రమిది. సెన్సార్‌వారు క్లీన్‌సర్టిఫికేట్ ఇచ్చారు.

జోగయ్య గురించి సినిమావారి జోక్‌లు

డిసెంబర్ 30 ఉదయం ఎ. వి. ఎం. స్టూడియోలో "స్టేట్‌రౌడీ" చిత్రం షూటింగ్ విరామసమయంలో అచిత్రంలో నటించే తారలు చాలా మంది ఫ్లోర్ బయట కూర్చొని ఉన్నారు. ఇంతలో హఠాత్తుగా జోగయ్య రాజీనామా చేసిన విషయం గురించి ఎవరో ఎత్తారు. "ఎన్. టి. రామారావు కారణ ప్రవర్తన చేసే వరకు విక్రమించారు"-అని తెలుగుదేశంలో నిమూరార శాఖా మంత్రిగా ఉన్నప్పుడు పదిల్చిన ఈ దేగొండి జోగయ్య ఇప్పుడు రామారావు అసమర్థుడు దద్దమ్మ-అని చెప్పడం పైగా సమర్థులైన సలికోటికి రాష్ట్ర పరిపాలనా బాధ్యతను అప్పచెప్పాలని ఆయనగారి సలహా ఒకటా! ఏం ప్లేటు మార్చేశాడయ్యా ఈ ఊసరవెల్లి!" అని చెప్పుకుని నవ్వుకోసాగారు. "ఆయనకూడా సినిమా రంగంనుండి రాజకీయరంగానికి వెళ్ళినవాడు కదా-అందుకే రంగులు మారాడు," అని మరొకరు ఇలా చాలా సేపటి వరకు జోగయ్యగురించే చర్చసాగింది. "ఇలాంటి తరుణంలో కాసనసభ నర్శ్యాలనీది, పార్టీకి రాజీనామాచేసి గొప్పవాడైపోరామనుకున్నారు పాపం, "అని ఒక నటుడు అంటుండగా "షాట్ రెడీ!" అంటూ ఫ్లోర్ లోంచి కబురువచ్చేసరికి అందరూ సెట్లోకి వెళ్ళారు.

అభిమానసంఘంవారి అవస్థ

ఇటీవల కథను నుంచి ఒక హీరో అభిమానుల సంఘంవారు వీరో మనోహర మద్రాసుకు వచ్చి, తమ పని పూర్తయ్యాక తమ అభిమాన హీరోతో చిత్రం నిర్మిస్తూన్న ఓ నిర్మాతను కలుసుకున్నారు. "సార్! మా హీరోతో మీరు సినిమా కోర్టులో పిక్చర్ తీస్తున్నారు మీరు పెట్టిన పేరు బాగా లేదు. వేరే పేరు పెట్టండి," అని సలహా ఇచ్చారు. దానికానిర్మాత 'మా కథకు తగ్గపేరు పెట్టాం. మీ చిత్రం కథ మా యూనిట్ లో ని వారికి తప్ప మరె వ్వరికీ తెలీదు. అసలు, కథ ఏమిటో నాకు తెలియకుండా వేరే పేరు పెట్టమని చెప్పడంలో అర్థమేమిటి?" అని అడిగారు. "మీరు పెట్టిన టైటిల్ సినిమా కోర్టులో తీసే చిత్రానికి తగిన పేరు కాదండీ," అన్నారు అసంఘంలోని ఒకరు. "అంటే ఒకే కథను సినిమా కోర్టులో తీస్తే ఒక పేరు; 35 ఎం. ఎం. లో తీస్తే ఒక పేరు ఉండాలని మీ సలహా! అన్నీ మీరు చెప్పి నట్లు వింటే, ఇక మేం చిత్రాలు తీయడం దేనికి మీరే వచ్చి మీ అభిమాన హీరోతో ఒక చిత్రం తీయవచ్చుగా!" అని మృదువుగా వాళ్ళకుబుద్ధిచెప్పి పంపించారునిర్మాత! ★

సినిమా (9వ పేజి తరువాత)

సుమన్ వెంటపడేవారికి ఇతర హీరోలకు గుండె కాలిపోయింది పాపం. ఒకరిద్దరు చిన్న హీరోలు సుమన్‌కన్నా తక్కువ రేటుకే నటిస్తామంటూ నిర్మాతలకు రాయ బారాలు పంపారు. ఈ బుద్ధి మంచే ఉండవలసింది.

నాచారంకి ఎన్. టి. ఆర్. మకాం మార్పు

తనకు సర్పదోషం వున్నందువల్ల ఒక సారి నాచారంలో నాగుపాము దర్శనమివ్వే సరికి ఎలాయితేవీ అక్కడున్నంచి మకాం మార్చేసిన ఎన్. టి. ఆర్. ఇప్పుడు తిరిగి అక్కడికే తన మకాం ను మార్చారు. అక్కడి రామకృష్ణా సినీ స్టూడియోలో ఆయనపర్యవేక్షణలో [illegible]

అలనాటి నటీమణి జయమ్మ కన్నుమూత

"స్వర్గసీమ, త్యాగయ్య" చిత్రాలలో నాగయ్య సరసన నటించిన బి. జయమ్మ డిసెంబర్ 20 న బెంగుళూరులో గుండె పోటుతో మరణించారు. [illegible] 74. [illegible]

నెల్లూరీయుల చిత్రం "కృష్ణగారి అబ్బాయి"

నాయుడుపేట స్వస్థలమైన కె. ఎల్. [illegible] "కృష్ణగారి అబ్బాయి" జనవరి 12 న సంక్రాంతి కానుకగా విడుదల కానున్నది.

నర్సారావుపేట ప్రి॥ సబ్ కోర్టులో

O. S. 121/71 E. P. 110/85

Between:

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా-గుంటూరు -డి.హో.

వెరసి

1) గుత్తికొండ కృష్ణమూర్తి 2) గోపాలం నాగేశ్వరరావు
3) బొల్లు సుబ్బారావు -జడ్జిమెంటు డెబ్టర్స్

పై నంబరు దావా డిక్రీ అమలు దరఖాస్తులో డిక్రీహోల్డర్ ఈ దిగువ షెడ్యూలు దాఖలా జె. డి. ఆర్‌లకాబూను ఆస్తిని వేలంవేయుటకు ద్వారా డిక్రీ బాకీని రాబట్టుకొనుటకు దరఖాస్తు దాఖలు చేసియున్నారు. కోర్టువారు 16-1-89 తేదిగా నిర్ణయించియున్నారు. సదరు ఆస్తిని వేలంలో పాట కొనదల్చుకొన్న వారు 16-1-89 తేది ఉ॥ 10-30 గం॥కు పైన ఉదహరించిన కోర్టు ఎదుట హాజరై పాటలో పాల్గొనవచ్చును.

షెడ్యూలు:- చిలకలూరిపేట సబ్‌రిజిష్ట్రారు యిలాకా [illegible] గ్రామములో వున్న ప్రతివాది చాలాకు ఆస్తి వివరం. సర్వే నం. 238/2ఎ యందు 26.42 సెంట్లలో య 6.00కు హద్దులు:-

తూర్పు: జెంపని అదెమ్మ, దక్షిణం: యం. పూర్ణయ్య, పడమర: యింటూరి చినవీరయ్య, ఉత్తరం: గడగొట్టు వెంకటసుబ్బయ్య.

DHR Value Rs. 5000/- Amaen ValueRs. 25000/-

సర్వే నం. 152 య 13.24 సెంట్లలో య 8.00కు హద్దులు:-

తూర్పు: సర్కారు డొంక, దక్షిణం: [illegible] వగైరా, ఉత్తరం: గుత్తికొండ రాఘవయ్య వగైరా, పడమర: గడగొట్టు రత్తయ్య వగైరా.

DHR Value Rs. 3000/- Ameen Value Rs. 4000/-

సర్వే నం. 240/బి, య 6.03 సెంట్లలో య 4.00కు హద్దులు:-

తూర్పు: గొల్లప్ప చెరువు, దక్షిణం: వి. నాగేశ్వరావు, పడమర: లక్ష్మయ్య, ఉత్తరం: అల్లప్ప చెరువు.

DHR Value Rs. 3000/- Ameen Value Rs 8000/-

సర్వే నం. 183/యు, య 5.38 సెంట్లలో య 1.00కు హద్దులు:-

తూర్పు: గడగొట్టు వెంకటసుబ్బయ్య, దక్షిణం: వై. రామయ్య, పడమర: కానం ముల్లయ్య, ఉత్తరం: మువ్వల చౌదరయ్య.

DHR Value Rs. 1500/- Ameen Value Rs 10000/-

-నడింపల్లి వెంకట అప్పారావు
డిక్రీహోల్డర్ తరఫు న్యాయవాది

జిల్లావార్తలు

(6వ పేజీ తరువాయి)

[illegible] ప్రొఫెసర్ డాక్టర్ టి. [illegible] హైదరాబాదు [illegible] రాష్ట్ర [illegible] నెల్లూరు సర్వో [illegible] డాక్టర్ కె. పురుషోత్తం, [illegible] శ్రీ [illegible] పాల్గొన్నారు.

అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు

మకరజ్యోతిసందర్భంగా ఈ నెల 14వ తమ్మిగుంట గ్రామంలో గల అయ్యప్పస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరుపుతున్నారు. ఆ రోజున అయ్యప్పస్వామికి [illegible] కూడా నిర్వహిస్తారట. ఈ ఉత్సవంలో వేలాది భక్తులు పాల్గొనాలని పాలకవర్గం తరఫున శ్రీ [illegible] తెలియజేస్తున్నారు.

రిటైర్డ్ అధ్యాపకుల సమస్యలు

ఉద్యోగవిరమణచేసిన కావలి జవహర్ భారతి అధ్యాపకులకు ప్రభుత్వం చెల్లించవలసిన మొత్తం ఇంతవరకు చెల్లించలేదట. యూనివర్సిటీ పబ్లిక్ పరీక్షలకు 'ఇన్విజిలేటర్లు' గా పనిచేసినందుకు విశ్వవిద్యాలయం ఇవ్వవలసిన [illegible] ఇవ్వలేదట. పదవీవిరమణ చేసిన వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అధ్యాపక సంఘ కార్యదర్శి శ్రీ కె. నాగరాజారావు విజ్ఞప్తిచేస్తున్నారు.

బిట్రగుంటలో చేలిన విజయవాడ వస్తువులు

విజయవాడలోశాసనసభ్యుడు శ్రీ వంగవీటి మోహనరంగారావు హత్య ఫలితంగా జరిగిన దాడులు, దౌర్జన్యాలు, దోపిడి సంఘటనల్లో చోరీఅయిన వస్తువులు బిట్రగుంటలో చేలాయట గుడ్డలు, ట్రాన్సిస్టర్లు, టేప్‌రికార్డర్లు తదితర వస్తువులు, బ్రాందీ వంటి మద్యపానీయాలు నగంధరకే విక్రయిస్తున్నారట. బిట్రగుంటకు చెందిన కొందరు ఉద్యోగులు విజయవాడలో [illegible] సందర్భంగా చేతికిఅందిన వస్తువులను కారుచౌకగా లభించిన వస్తువులను తీసుకునివచ్చి బిట్రగుంటలో గుట్టు చప్పుడు కాకుండా అమ్ముతున్నారట.

సూళ్ళూరుపేట సినిమా దోపిడీ!

సూళ్లూరుపేటలో నాలుగు సినిమా హాళ్ళున్నాయి. ఒక్కొక్కదానిలో నాలుగు తరగతులు, అదే ప్రకారం టిక్కెట్ రేట్లు వున్నాయి. అయితే ఏదైనా కొత్తసినిమా రిలీజైతే క్రిందితరగతులకు టిక్కెట్లివ్వరు. అన్నీ పైతరగతివే ఇస్తారు. పరిపాటిగా అధికకేట్లు [illegible] నేల, బెంచీలపై కూర్చోవలసి వస్తూంది. ఆ తరగతులకు వచ్చే ప్రేక్షకులు కూడా అధికరేటు చెల్లించాల్సి వస్తూంది. పరిసర ప్రాంతాలనుండి వచ్చే వేలాదిమంది ప్రేక్షకుల సినిమా మోజును బట్టి తమ దోపిడీకి వాడుకుంటున్న థియేటర్ యజమానులపై రెవిన్యూ అధికారులు ఎటువంటిచర్యా తీసుకోవడంలేదు. తమకు పట్టనట్లే వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా ఈ దోపిడీని అరికట్టి, ఏతరగతులకు తగిన టిక్కెట్లు ఆతరగతికే అమ్మించాలనిమనవి.

-సూళ్ళూరుపేటకుచెందిన ఒక సినిమా ప్రేక్షకుని గోడు ఇది, ఈ అక్రమ వర్త [illegible] థియేటర్ యజమానులే పంచ్చుంచుగా మానుకోవాలి. ప్రజలకు కోపంవస్తే ఏమి జరుగుతుందో వారికి తెలియని విషయం కాదు గదా!

చాటిచెప్పరా తెలుగోడా- చార్జీలచిలుము వాదవాడా!

గూడూరుకు రైల్లోవెళ్తే రార్జీజాస్తి అని తెలుగుబస్సుల్లో వెళ్ళాలనుకొని మొన్నటి రోజు ఎక్స్‌ప్రెస్ ఎక్కాను. లోపల సీట్లన్నీ ఖాళీ; జనం పల్చగా వున్నారు కాబట్టే పైసలు జాస్తిగావుంటాయని గుండెగుబేలుమన్నది! అయినా ఆదివారం కదా అని సర్దుకొని, రాజేశ్వరమ్మకుదండంపెట్టి, ఇటుతిరిగేసరికి కండక్టరు ప్రత్యక్షమయ్యాడు. పంచాక్షరి (ఐదునోటు) సమర్పిస్తే, రూపాయి ఇవ్వమన్నారు. చిల్లరలేక రెండు తిరిగిస్తాడేమో నని ఇచ్చాను; కానీ వట్టి టిక్కెట్ చేతిలో పెట్టారు. వెనుక కూడా ఏమీ వ్రాయలేదు. చిల్లరండీ అన్నాను-ఇదేమైనా చిల్లరమల్లర బస్సా, అంతర్ జిల్లా బస్సని బస్సు మన్నారు. బుద్ధి గడ్డితిని తెలుగు బస్సు ఎక్కినందుకు నా తల నేనే బాదుకోవాలన్పించింది.

ఇది కథకాదు. నేను పడిన వ్యధ. తెలుగు ప్రయాణీకులు ముందుగానే అది అంతర్‌జిల్లా బస్సో, జిల్లా లోగిలి బస్సో తెల్సుకుని గమనిస్తే పాడు-పిట్టలు చేసు [illegible]!

"చాటిచెప్పరా తెలుగోడా
చార్జీలచిలుము వాదవాడా
[illegible]
[illegible]"

ఇది శ్రీ వి. [illegible] అభ్యర్థన, ఆర్.టి.సి. వాళ్ళు ప్రకటనలు [illegible] చేయకపోతే, [illegible] బస్సులో [illegible] పెద్దలు [illegible] అకారణమైన సహాయము!

రణరంగంగా తయారౌతున్న ఆత్మకూరు జూనియర్ కాలేజి

ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కాలేజి రాజకీయవాదుల రణరంగంగా మారుతున్నది! ఎస్.ఎఫ్.ఐ., ఎ.బి.వి.పి. విద్యార్థులు తరచు ఘర్షణలకు దిగుతూ, దాష్టీకం చేసుకుంటూ కాలేజీలో భయానక పరిస్థితి సృష్టిస్తున్నారు. నవంబరు నెలలో ఈ కొట్లాటలు కృతిమించి, అదుపుచేయలేక వారంరోజులపాటు కాలేజీ మూసివారేశారు. సుధాకరరెడ్డి అనే విద్యార్థి ఎస్.ఎఫ్.ఐ. నుండి ఎ.బి.వి.పి.కి మారాడట. ఆకోపంతో అతన్ని, అతడి సోదరినికూడా కాలేజీలో ఒకసారి, ఇంటికివెళ్ళి ఒకసారి కొట్టారట. ప్రిన్సిపాల్‌గారు చేతులుమాని రిటైర్మెంటులో వున్నారట. ఆయనేమీ పట్టించుకోరు. గ్రామంలో ఎవరికీ విద్యార్థుల గొడవలు పట్టవు. కాలేజీనాశనమైపోతున్నదని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు.

అరచేతిలో స్వర్గం

(2వ పేజీ తరువాయి)

హామీని అమలు చేయాలంటే పందకోట్లకు పైబడి అదనంగా ఖర్చవుతుందట సంవత్సరానికి; ఇప్పటికే 820 కోట్ల రూపాయల లోటుతోవున్న తమిళనాడు బడ్జెట్‌లో ఈ పందకోట్లెట్లా తెస్తారన్నది ఉద్యోగులకు సమాధానం దొరకని ప్రశ్నార్థకం!

చిన్నచిన్న వాగ్దానాలతో కాలం వ్యర్థం చేయడమెందుకనుకున్నారేమో - జానకి రామచంద్రన్ ఏకంగా ఒక్క రూపాయికే ఒక్క కిలోబియ్యం లెక్కన పంచుతానని పేదవారిపై బ్రహ్మాస్త్రం విసిరింది; మరి అంత పెద్ద అబద్ధం చెప్పలేని కాంగ్రెస్‌ యులు ప్రస్తుతం పౌరసరఫరాలలో నెలకు 12 కిలోలుగా ఇస్తున్న బియ్యాన్ని, 20 కిలోలకు పెంచుతామని చెప్పి సరిపెట్టారు. రేటు విషయం వారు మాట్లాడలేదు!

కరుణానిధి ఇంకొక విచిత్రమైన వరం ప్రసాదించారు.-పేదరికం రేఖకు దిగువగా వుండే కుటుంబాలలో ఆడపిల్ల పెళ్ళిచేస్తే 5 వేలరూపాయల వరకట్నం అందజేస్తారట ఆయన! అయితే ఆ వధువు ఎనిమిదో తరగతివరకు చదివివుండాలని షరతట!

డి.ఎం.కె., కాంగ్రెస్ పార్టీలు రెండూ శాసనమండలిని పునరుద్ధరిస్తామని ప్రకటించాయి. ఈ వాగ్దానం రాజకీయ నిరుద్యోగులకు తప్ప, సాధారణ ఓటర్లకు పనికొచ్చేదికాదు! జయలలిత, జానకి, కాంగ్రెస్ పార్టీలు మూడూ తమిళనాడులో పూర్తి మద్యపాన నిషేధం అమలుచేస్తామని ప్రకటించాయి. కరుణానిధి ఎందువల్లనో ఈ విషయమై పెదవి విప్పడంలేదు.

తమిళనాడు ఓటర్లకు కాంగ్రెస్ ప్రధానంగా ఇస్తున్నహామీ.-అవినీతికి తావులేని స్వచ్ఛమైన పరిపాలన అందిస్తామని! అందుకు అనుగుణంగా రాజీవ్‌గాంధీ ఒక వినూత్నమైన పథకం ప్రకటించారు. దాని ప్రకారం కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, అధికారంలోకి వస్తే మంత్రులు కూడా ప్రతి ఏడాదీ తమ ఆస్తులను బహిరంగంగా ప్రకటిస్తారు. మధ్యలో ఏ మంత్రిపైన అయినా అవినీతిఆరోపణలువస్తే, న్యాయ విచారణవంటి కంచిలకు పులకరింపులకాకుండా రాష్ట్రంలో ప్రముఖులైన కొందరు పౌరుల చేత బహిరంగ విచారణ జరుపుతారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఈ హామీకి ప్రముఖస్థానం ఇచ్చారు. డి.ఎం.కె.తో సహా, ఇతర ద్రవిడపార్టీలేవీ ఈ వాగ్దానం చేయడానికి ముందుకురాలేదు.

శ్రీలంక విషయంలో తమిళ ఓటర్ల మనోభావాలకనుగుణంగా మాటలు చెప్పడానికి కాంగ్రెస్ సాహసించలేకపోయింది. డి.ఎం.కె., జానకి రామచంద్రన్ పార్టీలు మాత్రం ఎల్.టి.టి.ఇ.కి అనుకూలమైన రీతిలో వ్యవహరిస్తామని మాట ఇచ్చాయి. భాషావిధానంలో కాంగ్రెస్‌పార్టీ రాజీపడక తప్పలేదు. దేశమంతా అమలులోవున్న త్రిభాషా సూత్రాన్నుండి దారి తప్పి, తమిళం, ఇంగ్లీషులనుమాత్రమే అమలు చేస్తామని ప్రకటించింది, ఆపార్టీ జాతీయ విధానానికి ఇది పూర్తిగా విరుద్ధం. డిఎంకె భాషావిధానంకూడా జనతాదళ్‌కు వ్యతిరేకమైనదే!

మొత్తంమీద అన్నిపార్టీలు తమతమ సిద్ధాంతాలు, విధానాలు ప్రక్కనపెట్టి ఆచరణాత్మకమా కాదా అన్న విచక్షణకు ఆలోచనకు అవకాశమివ్వకుండా తమిళ ఓటర్లను ఆకర్షించడమనే ఏకసూత్రంతో తమతమ ఎన్నికల ప్రణాళికలు ప్రకటించాయి. వీటిలో ప్రజలు దేన్ని నమ్ముతారో, దేన్ని తిరస్కరిస్తారో జనవరి 21 తేదీ బ్యాలెట్ పెట్టెలు తెరిపించందాకా అర్థం కాదు. ★



మద్రాసు 'నవయుగ'వారి కేతిరెడ్డి విద్యాపీఠం నిర్వహించిన సాహితీ మహోత్సవంలో తమిళనాడు గవర్నరు సంమానారు డాక్టర్ ఎ. పద్మనాభరావు మెమెంటో బహూకరిస్తున్న ఎం. ఎస్. రెడ్డి, ప్రక్కన కేతిరెడ్డి హరిప్రసాదరెడ్డి

Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, Nellore - 524 001